


www.aksharamteluguudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 11 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 105 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఢిల్లీకి చేరిన కర్నాటకం

తానే ఐదేళ్లు సిఎంగా ఉంటానని సిద్దూ ప్రకటన

న్యూఢిల్లీ,జూలై10 కర్నాటకం ఢిల్లీకి చేరింది. ఢిల్లీలో సిఎం మార్పుపై ఊహాగానాలు చెలరేగాయి. ఈ క్రమంలో సీఎంగా ఐదేళ్ల పాటు– తానే కొనసాగుతానని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తేల్చి చెప్పారు. కర్నాటకలో నాయకత్వ మార్పుపై వస్తున్న ఊహాగాహానాలను కొట్టిపారేశారు. ప్రస్తుతానికి కర్నాటక సీఎం కుర్చీ ఖాళీ లేదన్నారు. డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిని చేయడం కోసం తనను కాంగ్రెస్ హైకమాండ్ రాజీనామా చేయమన్నట్లు– జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని చెప్పారు.

# 42శాతం బిసి రిజర్వేషన్ల అమలు




- అందుకు అనుగుణంగా ఆర్డినెన్స్
- ఆ తరవాత స్థానిక ఎన్నికల నిర్వహణ
- తెలంగాణ కేబినేట్ కీలకనిర్ణయం
- వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం

హైదరాబాద్,జూలై10 (అక్షరంన్యూస్)

తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వీటి ఆధారంగానే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. కేబినేట్ విశేషాలలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. రిజర్వేషన్ల అమలుకు 2018లో తెచ్చిన చట్టాన్ని సవరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు,వాకిటి శ్రీహరితో కలిసి పొంగులేటి మీడియాతో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట ఇచ్చామని.. ఈ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపామన్నారు. ఈ బిల్లుకు అనేక కొర్రీలు పెట్టారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో లీగల్ సమస్యలు రాకుండా అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడామన్నారు. 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. డెడికేషన్ కమిషన్ ద్వారా రిజర్వేషన్ ప్రాసెస్ పూర్తి చేస్తుందని వివరించారు. 2018లో ఉన్న చట్టాన్ని ఆర్డినెన్సు ద్వారా సవరించాలని కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరినప్పటి నుంచి మొత్తం 19 కేబినెట్ సమావేశాలు జరిగాయని గుర్తు చేశారు. నేటి వరకు 23 శాఖలకు సంబంధించి 327అంశాలపై ఈ కేబినెట్లలలో చర్చ జరిగిందని వివరించారు. 321 అంశాలను కేబినెట్ ఆమోదించింద న్నారు. కేబినెట్ ఆమోదించిన అన్ని అంశాల అమలుపై ఈ రోజు సమావేశంలో చర్చించామని తెలిపారు. కేబినెట్ ఆమోదించిన 96 శాతం అంశాలు అమలులోకి వచ్చాయని వివరించారు. మళ్లీ జులై 25న కేబినెట్ సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రతి మూడు నెలకొకసారి కేబినెట్ నిర్ణయాలపై చర్చిస్తామ న్నారు. ఇక అమిత్, సెయింట్ మేరీ విద్యా సంస్థలను యూనివర్సిటీలుగా గుర్తిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. రాష్ట్రంలో గోశాలలకు కొత్త పాలసీ తీసుకు వస్తున్నట్లు– వివరించారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల భూ సేకరణ పూర్తి చేయాలని కూడా నిర్ణయించామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని

➢ మిగతా 2వ పేజిలో..



## కల్తీకల్లుకు ఆరుగురు బలవ్వడం దారుణం

ఒక్కో కుటుంబానికి 20లక్షల పరిహారం చెల్లించాలి: కెటిఆర్

**హైదరాబాద్, జూలై10 ( (అక్షరంన్యూస్)**

హైదరాబాద్‌లో కల్తీ కల్లు బారిన పడి ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలన్నారు. ఒక్కొక్క కుటుంబానికి 20 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండి మెరుగైన చికిత్స అందించాలని కోరుతున్నట్లు కెటిఆర్ తెలిపారు. కుటుంబం కోసం కాయాకష్టం చేసే కష్టజీవులు కల్తీ కల్లు బారిన పడకుండా జాగ్రత్త పడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. ఇంతమంది చనిపోతే ఇప్పటి వరకూ ఎలాంటి

➢ మిగతా 2వ పేజిలో..

# రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం

- 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభం
- వచ్చే ఐదేళ్లలో పట్టాలకెక్కనున్న వెయ్యి కొత్త రైళ్ళు
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి



**న్యూఢిల్లీ, జూలై10 :** (అక్షరంన్యూస్)

రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఐదేళ్లలో కొత్తగా వెయ్యి రైళ్లను పట్టాలు ఎక్కించాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ గురువారం న్యూఢిల్లీలో వెల్లడించారు. రానున్న ఐదేళ్లలో ఈ కొత్త రైల్వే సర్వీసులు ప్రారంభిస్తామని అన్నారు. 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు ప్రారంభించడమే భారతీయ రైల్వే లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. రైల్వే ఎగుమతులు ద్వారా ప్రపంచంలోనే భారత్ కీలక పాత్ర పోషించనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక రైల్వే ద్వారా సరుకు రవాణాలో ఇది దేశానికే వెన్నుముకగా నిలవనుందన్నారు. గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా 35 వేల కిలోమీటర్ల మేర కొత్త రైల్వే ట్రాక్‌ను నిర్మించామని వివరించారు. ఇది జర్మనీ దేశంలోని మొత్తం రైల్వే ట్రాక్‌తో సమానమని సోదాహరణగా చెప్పారు. ఒక్క ఏడాదిలోనే 5,300 కిలోమీటర్ల

➢ మిగతా 2వ పేజిలో..

## ఢిల్లీ సహా ఉత్తరాదిలో స్వల్ప భూ ప్రకంపనలు

- హర్యానాలోని జజ్జర్ కేంద్రంగా భూకంపం
- రిక్టర్ స్కేలుపై తీవ్రత 4.4 గా ఉన్నట్లు గుర్తింపు




**న్యూఢిల్లీ, జూలై10** (అక్షరంన్యూస్)

దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఉత్తరాదిలో పలు ప్రాంతాల్లో స్వల్ప భూకంపం వచ్చింది. గురువారం ఉదయం 9.04 గంటలకు ఢిల్లీ–ఎన్‌సీఆర్‌తోపాటు దాని సరిహద్దుల్లో ఉన్న రాష్ట్రాల్లో భూమి కంపించింది. దీని తీవ్రత 4.4 గా ఉన్నదని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ వెల్లడించింది. భూకంప కేంద్రం హర్యానాలోని జజ్జర్‌లో ఉన్నదని తెలిపింది. భూమి అంతర్భాగంలో 10 కిలోమీటర్లలోతులో ప్రకంపనలు సంభవించాయని పేర్కొంది. భూకంపంతో భయందోళనలకు గురైన ప్రజలు రోడ్లపైకి పరుగులు తీశారు. ఢిల్లీ రాజధాని పరిధిలోని నోయిడా, గజియాబాద్‌తోపాటు– హార్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లో కూడా భూమి కంపించిందని అధికారులు వెల్లడించారు. ఇలా ఉత్తర భారత వాసులను భూకంపం వణికించింది. దేశ రాజధాని దిల్లీ, ఎన్‌సీఆర్ సహా పలు ప్రాంతాల్లో

➢ మిగతా 2వ పేజిలో..

## ట్రాక్టర్‌ను ఢీకొన్న స్కార్పియో

### ముగ్గురు హైదరాబాదీల మృతి

**కర్నూలు, జూలై10 :** (అక్షరంన్యూస్)

కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు మండలంలో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కాల్వబుగ్గ ప్రాంతం కాశిరెడ్డినాయన ఆశ్రమం సమీపంలో ట్రాక్టర్‌ను

➢ మిగతా 2వ పేజిలో..

## చైనాలో అధికార మార్పిడి తప్పదా

- కొంతకాలంగా అజ్ఞాతంలోకి జిన్‌పింగ్
- జిన్‌పింగ్‌ను తప్పించేపనిలో కమ్యూనిస్టులు
- ప్రపంచవ్యాప్తంగా చైనా రాజకీయాలపై చర్చ



బీజింగ్,జూలై10((అక్షరంన్యూస్)

చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు అధ్యక్ష బాధ్యతల నుంచి తొలగిపోతున్నారన్న వార్త ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆయన అధికారం నుంచి తప్పుకోబోతున్నారనే ఊహాగానాలు జోరందుకున్నాయి. కొంతకాలంగా జిన్‌పింగ్ బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉండటం, బ్రిక్స్ సమావేశానికి

➢ మిగతా 2వ పేజిలో..

## ఆపరేషన్ కగార్‌పై మాట్లాడితే అర్బన్ నక్సల్ అన్నారు..

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆవేదన



హైదరాబాద్,జూలై10(అక్షరంన్యూస్)

: ఆపరేషన్ కగార్‌పై రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడిన వెంటనే తనపై అర్బన్ నక్సలైట్, దేశద్రోహి ముద్ర వేశారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్

➢ మిగతా 2వ పేజిలో..

# స్కూలు బస్సులో మంటలు

## విద్యార్థులకు తప్పిన ముప్పు

**సంగారెడ్డి, జూలై10 :** సంగారెడ్డి జిల్లాలో కిష్టారెడ్డిపేటలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సులో మంటలు చెలరేగాయి. ఔటర్ రింగ్ రోడ్డు కు సమీపంలో రెడ్లగడ్డలో విద్యార్థులను బస్సులోకి ఎక్కిస్తున్న క్రమంలో మంటలు అంటుకున్నాయి. వెంటనే విద్యార్థులను బస్సు డ్రైవర్, క్లీనర్ కిందకు దించేశారు. చూస్తుండగానే బస్సు మొత్తం మంటలు వ్యాపించాయి. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేశాయి. బస్సు పాక్షికంగా కాలిపోయిందని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ప్రాణాపాయ తప్పడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. షార్ట్ సర్క్యూట్ తోనే బస్సులో మంటలు అంటుకున్నట్టు- సమాచారం.

## ఒకే సినిమాగా బాహుబలి విడుదల

### అక్టోబర్ 31న విడుదలకు నిర్ణయం

### పదేళ్ల జ్ఞాపకాలపై రాజమౌళి సంచలన ప్రకటన

**హైదరాబాద్, జూలై10 :** బాహుబలి సినిమాతో తెలుగు ఇండస్ట్రీని హాలీవుడ్ రేంజ్ కు తీసుకెళ్లిన దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి.. ఈ మూవీ అభిమానులకు సర్ ప్రైజ్ ప్రకటించారు. అద్భుతమైన విజువల్స్, పోరాట సన్నివేశాలు, భావోద్వేగాలతో సరికొత్త ప్రపంచాన్ని సృష్టించిన 'బాహుబలి' విడుదలై 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా రాజమౌళి సోషల్ మీడియా వేదికగా ఈ మూవీ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.. రెండు భాగాలను కలిపి ఒకే మూవీగా తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. 'బాహుబలి: ది ఎపిక్' -టైటిల్ తో ఈ మూవీని అక్టోబర్ 31న తెలుగు, తమిళ్, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు- ప్రకటించారు. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, దగ్గుబాటి రానా,. అనుష్క శెట్టి, తమన్నా హీరోయిన్లుగా.. రమ్య కృష్ణ, నాజర్, సత్యరాజ్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈమూవీ తొలి భాగం 'బాహుబలి: ది బిగినింగ్' జూలై 10, 2015న విడుదలైంది. రెండో భాగం 'బాహుబలి 2: ది కన్‌క్లూజన్' 2017లో విడుదలైంది. భారతీయ సినీ చరిత్రలోనే తొలిసారి రూ.వెయ్యి కోట్లు వసూల్ చేసిన చిత్రంగా ఈ మూవీ చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రెండు భాగాలు.. ఒకే సినిమాగా వస్తున్న 'బాహుబలి: ది ఎపిక్'ను చూసేందుకు ఎదురుచూస్తున్నట్లు- మూవీ లవర్స్, అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.

## పెన్షన్ డబ్బుల కోసం కిరాతకం

### తల్లిని బండరాయితో మోది హత్య

**నిజామాబాద్, జూలై10 :** పింఛన్ డబ్బుల కోసం తల్లిని ఓ దుర్మార్గ కుమారుడు హత్య చేసాడు. ఈ సంఘటన నిజామాబాద్ జిల్లాలోని వర్ని పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే.. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. మోస్రా మండలం జలాల్పూర్ గ్రామానికి చెందిన గొల్ల సాయవ్వ (57) కుమారుడు గొల్ల సాయిలు తల్లి పింఛన్ డబ్బుల విషయంలో గొడవ పడి డబ్బుల ఇవ్వకపోవడంతో తల్లిని బండరాయితో తల, ఛాతి, కడుపు మీద బలంగా కొట్టడంతో తీవ్రంగా గాయపడింది. ఇది గమనించిన చుట్టుపక్కల కాలనీవాసులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయగా సాయవ్వను బోధన్ ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లి వైద్యులు పరీక్షించగా ఆమె అప్పటికే మృతి చెందిందని వైద్యులు తెలిపారు. మృతురాలి చెల్లెలు కొడుకు జెట్టి మహేష్ పోలీసులకు ఫిర్యాదు మేరకు వర్ని ఎస్ఐ మహేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## భార్యను తొక్కి చంపేసిన కిరాతకుడు

**బెంగళూరు, జూలై10 :** ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దారుణానికి తెగించాడు. తన భార్య మెడపై కాలుతో తొక్కి చంపేశాడు. ఈ సంఘటన బెంగళూరులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శ్రీనివాసపూర్‌లో పద్మజ- హరీష్ కుమార్ అనే దంపతులు నివసిస్తున్నారు. దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేస్తుండగా భార్య ఓ ప్రైవేటు- కంపెనీలో జాబ్ చేస్తోంది. హరీష్ గత కొన్ని నెలల నుంచి జాబ్ మానేసి ఇంటి వద్దే ఉంటున్నాడు. దంపతుల మధ్య గత కొన్ని రోజుల నుంచి గొడవలు జరుగుతున్నాయి. షాపింగ్‌కు వెళ్లొచ్చిన భార్యతో భర్త గొడవకు దిగాడు. దంపతులు మధ్య ఘర్షణ తారాస్థాయికి చేరుకోవడంతో భార్య గొంతునులిమిన నెట్టేశాడు. ఆమె కిందపడిన వెంటనే మెడపై కాలుతో తొక్కడంతో ఊపిరాడక భార్య ఘటనా స్థలంలోనే చనిపోయింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని భర్తను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## చైనాలో అధికార మార్పిడి తప్పదా

➤ మొదటి పేజి తరువాయి

హాజరు కాకపోవడం ఈ అనుమానాలకు బలం చేకూర్చాయి. ఈ క్రమంలో చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ అధికారాన్ని వీడబోతున్నారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. నియంతృత్వ పోకడలతో చైనా మొత్తాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్న జిన్‌పింగ్ ఇప్పుడు ఎందుకు అనూహ్యంగా తప్పుకుంటున్నారన్నది అంతు చిక్కట్లేదు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అధికారాన్ని వీడబోతున్నారనే ఊహాగానాలు, అంతర్జాతీయ మీడియా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. దశాబ్దానికి పైగా చైనా రాజకీయాలను శాసిస్తున్న జిన్‌పింగ్, తన పాలనా పగ్గాలను నెమ్మదిగా కమ్యూనిస్టు పార్టీలోని కీలక విభాగాలకు బదిలీ చేస్తున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవలి కాలంలో జిన్‌పింగ్ పలు కీలక అంతర్జాతీయ సమావేశాలకు, దేశీయ అధికారిక కార్యక్రమాలకు దూరంగా ఉండటం ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది. బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సుకు ఆయన గైర్హాజరయ్యారు. గత 12 ఏళ్లలో ఆయన బ్రిక్స్ సమావేశానికి హాజరుకాకపోవడం ఇదే మొదటిసారి. చైనాలో జిన్‌పింగ్ తనదైన ముద్ర వేశారు. ఓ నియంతగా పేరు తెచ్చుకున్నారు. అదే సమయంలో చైనాను అగ్రస్థానంలో నిలిపేందుకు అనేక సంస్కరణలు చేపట్టారు. షీ జిన్‌పింగ్ 2012లో చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుండి ఆయన తన అధికారాన్ని పటిష్టం చేసుకోవడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. తన పాలన ప్రారంభంలోనే అగ్రశ్రేణి నాయకుల నుంచి చిన్న ఉద్యోగుల వరకు అందరినీ లక్ష్యంగా చేసుకున్నారు. భారీ ఎత్తున అవినీతి వ్యతిరేక ప్రచారాన్ని ప్రారంభించారు. ఇది పార్టీలో తన ప్రత్యర్థులను తొలగించి, తన పట్టు నిలుపు కునేందుకు సహాయపడింది. జిన్‌పింగ్ తనకు అనుకూలంగా 2018లో రాజ్యాంగాన్ని సైతం సవరించారు. అధ్యక్ష పదవికి ఉన్న రెండు-పదవీకాలాల పరిమితిని తొలగించారు. ఇది ఆయనకు జీవితకాల అధ్యక్షుడిగా ఉండే అవకాశాన్ని కల్పించింది. ఈ చర్య ద్వారా ఆయన అధికారాన్ని తన గుప్పిట్లో శాశ్వతంగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని అర్థమైంది. అందుకే ఆయన ఓ నియంతలా పేరు తెచ్చుకున్నారు. చైనా చరిత్రలో మావో జెడాంగ్ తర్వాత అత్యంత శక్తివంతమైన నాయకుడిగా మారారు. శాశ్వత అధ్యక్షుడిగా ఉండేందుకు జిన్‌పింగ్ రాజ్యాంగ నిబంధనలను మార్చుకున్నప్పటికీ, ఇప్పుడు ఆయన అధికారాన్ని వదులుకునేందుకు సిద్ధమయ్యారనే వార్తలు ఆసక్తి రేపుతున్నాయి.

# రైల్వేలపై కేంద్రం కీలక నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి..** మేర ట్రాక్‌ను భారతీయ రైల్వే నిర్మించిందని చెప్పారు.ఏడాదిలో 30 వేల వ్యాగన్లు, 15వందల లోకోమోటివ్ లను భారతీయ రైల్వే తయారు చేస్తుందని పేర్కొన్నారు. ఇది ఉత్తర అమెరికా, యూరప్ తయారు చేస్తున్న రైల్వే వ్యాగన్ల కంటే అధికమన్నారు. మరోవైపు భారతీయ రైల్వేలో పెట్టబడులు రూ. 2 వేల కోట్ల నుంచి రూ. 2.25 లక్షల కోట్లు ఏగబాకాయని చెప్పారు. అందులో రూ. 20 వేల కోట్లు.. పీపీపీ ద్వారా అదనంగా వచ్చాయని ఆయన వివరించారు. జపాన్ సహకారంతో బుల్లెట్ రైలు తయారు చేస్తున్నామన్నారు. ఇది 2026 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నామని తెలిపారు. 2027లో దీనిని ప్రారంభిస్తామన్నారు. ఇక ఏడాదిలో రైళ్లు పట్టాలు తప్పిన ఘటనలు 170 నుంచి 30కి తగ్గాయన్నారు. మొత్తంగా పరిశీలిస్తే.. రైలు ప్రమాదాలు 80 శాతం మేర తగ్గాయని వివరించారు. ట్రాకులు అప్ గ్రేడ్ చేయడం.. పాయింట్స్, సిగ్నలింగ్ వ్యవస్థలను ప్రతి రోజు సమీక్షించడం ద్వారా ఈ ప్రమాదాల నివారించడం సాధ్యమైందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వివరించారు.

## 42శాతం బిసి రిజర్వేషన్ల అమలు

➤ మొదటి పేజి తరువాయి

కేబినెట్ నిర్ణయించిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ అంశంలో న్యాయ సమస్యలపై చర్చించేందుకు రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను ఈ కేబినెట్ సమావేశానికి ఆహ్వానించామన్నారు. ఆయనతో ఈ అంశంపై చర్చించామని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం.. మార్చిలోపు మరో లక్ష ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయ్యాలని నిర్ణయించామని చెప్పారు. దేశానికే ఆదర్శంగా రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా పూర్తిచేశాం అని పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 17వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చేందుకు జాబ్ క్యాలెండర్ సిద్ధంగా ఉందన్నారు. మార్చిలోపు లక్ష ఉద్యోగాలు ఇచ్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే 60వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. గోశాల పాలసీపై చర్చ చేశామని చెప్పారు. ఎంకేపల్లి, యాదగిరిగుట్ట, వేములవాడలలో అత్యాధునిక గోశాలలు నిర్మించాలని నిర్ణయించామన్నారు. 82 కోట్ల చేప పిల్లలను ఈసారి చెరువుల్లో పెంచడానికి రూ. 120 కోట్లు- విడుదల చేశామని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. గతంలో పదేళ్లపాటు- రిజర్వేషన్లు అమలయ్యేలా చేసిన చట్టానికి సవరణ చేయాలని కూడా ఈ కేబినెట్‌లో నిర్ణయించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ చట్టంలో సవరణలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన ఆర్డినెన్స్‌ను త్వరలో జారీ చేయాలని యోచిస్తోంది. ఇదే కారణంగా రాష్ట్ర అసెంబ్లీని ప్రోరోగ్ చేసినట్లు సమాచారం. అలాగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని నిర్వహించే దిశగా ప్రభుత్వం ఆలోచనలో ఉంది. ఇకపై హైకోర్టు ఆదేశాల ప్రకారం, సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కేబినెట్‌లో ఈ అంశంపై కూడా కీలక చర్చ జరిగినట్టు తెలుస్తోంది. వర్షాకాలం ప్రారంభమై ఉన్న నేపథ్యంలో, భారీ వర్షాలు, వరదల పరిస్థితులను ఎదుర్కొనడంలో అవసరమైన ముందస్తు చర్యలు, సహాయ చర్యల అమలుపై కూడా ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. గత కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించడంతో పాటు-, ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాల పురోగతిపై కూడా మంత్రివర్గం సమీక్షించింది.

## ఢిల్లీ సహా ఉత్తరాదిలో స్వల్ప భూ ప్రకంపనలు

**మొదటిపేజీ తరువాయి..** గురువారం ఉదయం భూప్రకంపనలు సంభవించాయి. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. హరియాణాలోని ఝజ్జర్‌కు ఈశాన్యాన 3 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు- జాతీయ భూకంప కేంద్రం వెల్లడించింది. ఈ ప్రాంతం పశ్చిమ ఢిల్లీకి కేవలం 51 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. దీంతో దేశ రాజధానిలో ప్రకంపనలు భారీగానే చోటుచేసుకున్నాయి. రాజస్థాన్, ఉత్తర్‌ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లోనూ భూమి కంపించింది. గతంతో పోలిస్తే ఈసారి ప్రకంపనల తీవ్రత కాస్త ఎక్కువగానే ఉన్నట్లు- తెలుస్తోంది. భూమి కంపించడంతో అనేక చోట్ల ప్రజలు, కార్యాలయాల్లో పని చేసే ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించ లేదని అధికారులు తెలిపారు. మరోవైపు, ఢిల్లీలో బుధవారం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీనికి తోడు ఇప్పుడు ప్రకంపనలు చోటు చేసుకోవడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అటు ఎన్డీఆర్ఎఫ్ దీనిపై అడ్వైజరీ జారీ చేసింది. ప్రజలు ఆందోళనకు గురికావొద్దని, ఇలాంటి సమయాల్లో లిఫ్ట్‌కు బదులుగా మెట్లు దిగి కిందకు రావాలని సూచించింది.

## కల్తీకల్లుకు ఆరుగురు బలవ్వడం దారుణం

**మొదటిపేజీ తరువాయి..** చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేస్తూ కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

## ట్రాక్టర్‌ను ఢీకొన్న స్కార్పియో

**మొదటిపేజీ తరువాయి..** స్కార్పియో వాహనం ఢీకొట్టడంతో ముగ్గురు చనిపోయారు. పోలీసుల ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన ఆరుగురిని ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులలో మహిళ పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. మృతులు షేక్ కమల్ బాషా(50), మున్ని(35), షేక్ నదియా(03)గా గుర్తించారు. ఓ కుటుంబం హైదరాబాద్ నుంచి కడప జిల్లాలోని మైదకూరుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆపరేషన్ కగార్‌పై మాట్లాడితే అర్బన్ నక్సల్ అన్నారు..

➤ మొదటి పేజి తరువాయి

ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సీపీఐ మఖ్దూమ్ కార్యాలయ పునఃప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ, మఖ్దూమ్ తెలుగు నేలపై జన్మించిన గొప్ప కమ్యూనిస్టు నేత అని కొనియాడారు. సింగరేణి కార్మిక ఉద్యమంతో ఆయనకు ఆత్మీయ సంబంధం ఉందని తెలిపారు. 1974 ఫిబ్రవరి 17న జరిగిన ఈ కార్యాలయ పునాది కార్యక్రమానికి అప్పటి కాంగ్రెస్ మంత్రులు హాజరయ్యారని గుర్తు చేశారు. కాంగ్రెస్-కమ్యూనిస్టుల అనుబంధం విడదీయరానిదని స్పష్టంచేశారు. నేను ఎప్పటినుంచో కమ్యూనిస్టు భావజాలానికి మద్దతుగా ఉన్నాను. ఈ దేశంలో లౌకికవాదం, ప్రజాస్వామ్యం నిలదొక్కుకోవాలంటే లెఫ్ట్ శక్తులు బలపడాలి. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌తో పాటు- కమ్యూనిస్టులతో కలిసి విజయాన్ని సాధించాం అని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించిన ఆయన, ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీ భూసంపదను కార్పొరేట్ కంపెనీలకు దక్కించేందుకు ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించినా, కేంద్రం మానవతా దృక్పథంతో కాకుండా మారణయత్నాలతో ముందుకు వెళుతోంది. ఇది బాధాకరం అని అన్నారు. ఇక ఎలక్షన్ కమిషన్ వ్యవహారాలపై కూడా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని వ్యక్తులకు లాభం చేకూర్చే విధంగా ఈ సంస్థ మారిందని, ఇది ప్రజాస్వామ్యానికి శోచనీయ పరిణామమని విమర్శించారు.

## నోయిడా కెమికల్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

**నోయిడా, జూలై10 :** నోయిడా సెక్టార్ 8లోని ఒక రసాయన కర్మాగారంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. దీంతో ఫ్యాక్టరీ ఆవరణ నుండి పెద్ద ఎత్తున దట్టమైన పొగలు ఎగసిపడటంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురియ్యారు. భారీగా మంటలు చెలరేగుతుండటంతో వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక దళాలు హుటాహుటినా సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను ప్రారంభించాయి. అగ్నిమాపక దళం తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చినట్లు- అధికారులు తెలిపారు. ఈ అగ్నిప్రమాదంలో నలుగురు కార్మికులు గాయపడ్డారు. పోలీసులు కూడా సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన కార్మికులను చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## శ్రీశైలం జలాశయానికి భారీగా వరద

### మూడు గేట్లు ఎత్తి నీటి విడుదల

**శ్రీశైలం, జూలై10 :** కృష్ణ బేసిన్‌కు వరద ప్రవాహం యధావిధిగా కొనసాగుతుంది. శ్రీశైలం జలాశయానికి 1,62 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతుండగా శ్రీశైలం ప్రాజెక్టు ఎగువన ఉన్న జూరాల12 సుంకేసుల ప్రాజెక్టు 13 గేట్లను ఎత్తి దిగువ శ్రీశైలంకు నీటిని వదులుతున్నారు. శ్రీశైలం జలాశయంనకు లక్ష అరవై వేల క్యూసెక్కుల ఇన్ ఎ÷-లో కొనసాగుతుండడంతో ప్రాజెక్ట్ మూడు గేట్లను ఎత్తి దిగువ నాగార్జునసాగర్ ప్రాజెక్టు వైపుకు 81 వేల క్యూసెక్కులు కుడి ఎడమ గట్టు జల విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 67 వేల క్యూసెక్కుల నీటిని వదులుతుండడంతో నాగార్జునసాగర్ కు మొత్తం 1లక్ష 48 వేల క్యూసెక్కుల నీటిని వదులు తున్నారు. ఎగువ కర్ణాటక మహారాష్ట్ర ను కురుస్తున్న వర్షాలకు జూరాల ఎగువన ఉన్న అలమట్టి నారాయణపూర్ ప్రాజెక్టులకు ఇన్ ఎ÷-లో సాగుతుంది. నారాయణపురం డ్యాం నుంచి జూరాల ప్రాజెక్టుకు ఒక లక్ష పదివేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నడంతో 12 గేట్ల ఎత్తి శ్రీశైలం వైపుకు వెళుతున్నారు. జూరాలలో ఎగువ దిగువ విద్యుత్ కేంద్రాల ద్వారా ఉత్పత్తి అనంతరం మరో 29వేల కేశకులను వదులుతున్నారు. సుంకేసుల బ్యారేజ్ కి ఎక్కువ తుంగభద్ర నది నుంచి 55 వేల క్యూసెక్కుల ఇన్ ఎ÷-లో వస్తుంది. దీంతో ప్రాజెక్ట్ అధికారులు 13 గేట్లను ఎత్తి దిగువ శ్రీశైలం వైపుకు 52 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుపై ఆధారపడిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా 1600 కి శక్తుల నీరు ఎత్తిపోస్తుండగా... రాయలసీమకు పోతిరెడ్డిపాడు ద్వారా 20వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం జలాశయంలో 215 టీఎంసీలకు గాను ప్రస్తుతం 202 టిఎంసిల మేర నీరు నిలువ ఉంది. అడుగులలో 885 అడుగులకు గాను 882.70 అడుగులలో నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టులో ఇంతే స్థాయిలో నీటిని నిలువ ఉంచుతూ శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు- ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహానికి అనుగుణంగా గేట్లు- తెరుస్తూ మూస్తూ వస్తున్నారు. గురువారం మూడు గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. మరో వారం రోజుల పాటు- ఇదే మోతాదులో కృష్ణా బేసిన్ కు వరద కొనసాగే అవకాశాలు ఉన్నట్లు- అధికారులు అంచనా వేస్తున్నారు.

## నెల్లూరుకు దాడుల సంస్కృతి పరిచయం

### తానెక్కడికీ పారిపోలేదని..నెల్లూరులోనే ఉన్నా

### ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై నల్లపురెడ్డి విమర్శలు

**నెల్లూరు, జూలై10 :** నెల్లూరుకు కూడా దాడుల సంస్కృతి తీసుకుని వచ్చిన ఘనత ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిదని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మరోసారి విమర్శలు చేశారు. డబ్బుందన్న అహంకారంతో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఇలాంటి దాడులు చేయిస్తుందన్నారు. దాడులు చేసే సంస్కృతిని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నెల్లూరు జిల్లాకు పరిచయం చేశారని విమర్శించారు. తాను ఎక్కడికీ పారిపోలేదని, ఇప్పుడే వచ్చి అరెస్టు చేసుకోవచ్చన్నారు. తాను నెల్లూరు వదిలి వెళ్లి ఎక్కడో దాక్కున్నట్లు చెప్పడం హాస్యాస్పదం అని ప్రసన్న కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి నెల్లూరులో మీడియాతో మాట్లాడారు. 'నాది నల్లపరెడ్డి శ్రీనివాసుల రెడ్డి బ్లడ్. భయపడటం మా బయోడేటాలోనే లేదు. కేసులకు, అరెస్టులకు భయపడే మనస్తత్వం నాది కాదు. నేను నెల్లూరు వదిలి వెళ్లి ఎక్కడో దాక్కున్నట్లు- ప్రచారం చేస్తున్నారు. చేతికి నొప్పి ఉంటే చెన్నైలోని చికిత్స చేయించుకుని వచ్చా. ఆస్పత్రికికి వెళ్తే.. నేను పారిపోయినట్లు- ప్రచారం చేశారు. ప్రసన్న కాళ్లు, చేతులు కట్టేసి.. తన కాళ్ల కింద పడేయ్యమని ప్రశాంతి రెడ్డి చెప్పారట. నేను ఇప్పుడు ఇంట్లోనే ఉన్నా, ఎవరొస్తారో రండి. మా ఇంటిపై దాడికి వచ్చిన వారి వీడియోలు ఉన్నాయి. పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు జరపాలని ప్రసన్న కుమార్ రెడ్డి కోరారు. కోవూరు నియోజకవర్గం పడుగుపాడులో జరిగిన వైసీపీ సమావేశంలో టీ-డీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై ప్రసన్న కుమార్ రెడ్డి వ్యక్తిగత దూషణలు చేశారు. ప్రసన్న వ్యాఖ్యలు మహిళలను కించపరిచేలా ఉన్నాయని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ ఖండించారు. ఎమ్మెల్యే ప్రశాంతి నెల్లూరు ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ప్రసన్నపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ మరుసటి రోజు రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ప్రసన్న నివాసంపై దాడికి పాల్పడ్డారు. ఇంటిలోని ఫర్నీచర్ సహా పలు కార్లు ధ్వంసమయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదాం

### పార్టీ మైనార్టీ సెల్ సమావేశంలో హరీష్ రావు

**హైదరాబాద్, జూలై10 :** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదామని బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్యే హరీశ్‌రావు పిలుపునిచ్చారు. మాజీ మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ హైదరాబాద్ మైనార్టీ విభాగం సమావేశాన్ని తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ తమది సెక్యులర్ ప్రభుత్వమని చెప్పుకొనే కాంగ్రెస్.. 20 నెలలు గడుస్తున్నా ఒక్క మైనార్టీనేతను మంత్రిగా చేయలేదన్నారు. హైడ్రా, మూసీ పేర్లతో రేవంత్ సర్కార్ ముస్లింల ఇళ్లను కూల్చి వారికి గూడులేకుండా చేసిందన్నారు.

## రంజన్ రతన్ ఎస్పీ స్థాయికి ఎదగడం ఎల్లారెడ్డి కే గర్వకారణం

• మాజీ జెడ్పిటిసి: షేక్ గయాజుద్దీన్



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ జూలై 10/ అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన రంజన్ రతన్ ఎస్పీ స్థాయికి ఎదగ డం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికే ఎంతో గర్వ కారణమని మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సీనియర్ నాయకుడు షేక్ గ యాజుద్దీన్ అన్నారు గురువారం ఎస్పీ తన స్వస్థలమైన ఎల్లారెడ్డి పట్టణానికి వచ్చిన సందర్భంగా ఎస్పీ దంపతులకు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఎస్పీ రంజన్ రతన్ మాట్లాడుతూ ఎల్లారె డ్డి ప్రజల అభిమానానికి ఎంతో కృతజ్ఞుతు డై ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ మాజీ జెడ్పిటి సి మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అయిదు స్వచ్ఛ ఆటోలను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రారంభము చేసిన ఎమ్మెల్యే

• చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి/ కరీంనగర్,జులై 10 (అక్షరం న్యూస్)

చొప్పదండి పట్టణం లో శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో భాగంగా చొప్పదండి మున్సిపాలిటీ ద్వారా కొనుగోలు చేసిన ఇంటింటి నుండి తడి చెత్త పొడిచెత్త సేకరించే 40 లక్షల రూపాయల విలువ గల ఐదు నూతన వాహనాలను ప్రారంభించడంతో పాటు, జవహర్ నవోదయ విద్యాలయంలో 15 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినారు అనంతరం విద్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. గురుపౌర్ణమి పురస్కరించుకుని మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కే.నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, పలువురు అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ అందుబాటులోకి ఉర్దూఘర్ షాదిఖానాలు

• ఉర్దూఘర్ అధ్యక్షులు డాక్టర్ నయీమ్ ఖురేషి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 10జులై/ అక్షరం న్యూస్: కొత్తగూడెం ఉర్దూ ఘర్ షాదీ ఖానాల అభివృద్ధి పనులు మరికొద్ది రోజుల్లో ప్రారంభమవుతాయని రాష్ట్ర మైనార్టీ నాయకులు ఉర్దూఘర్ అధ్యక్షులు డా.నయీమ్ ఖురేషి పేర్కొన్నారు. గురువారం నయీమ్ ఖురేషి కార్యాలయం లో జరిగిన కార్య నిర్వాహక కమిటీ సమావేశంలో ఖురేషి మాట్లాడుతూ ఉర్దూ ఘర్ 2008 దోవ సంవత్సరంలో నిర్మించి ఇప్పటికీ సుమారు 17 సంవత్సరాలు అవుతోందని ఇప్పుడు దీనికి మరమ్మత్తుల అవసరమని కొత్తగూడెం శాసనసభ్యులు శ్రీ కూనంనేని సాంబశివరావు గారి దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి సిఎస్ఆర్ నిధుల నుంచి రూ.20 లక్షలు మంజూరు చేయించడం జరిగిందని. తద్వారా మరమ్మతులు మరియు అభివృద్ధి పనులు మరి కొద్ది రోజుల్లో ప్రారంభమవుతాయని తెలిపారు. ఉర్దూఘర్ పై నిర్మించిన పై అంతస్తు ఇప్పటి వారికి కాంట్రాక్టర్ మేనేజింగ్ కమిటీ వారికీ హ్యాండ్ఓవర్ చేయలేదని దీనికి సంబంధించి ఉర్దూఘర్ కన్వీనర్ కొత్తగూడెం తాసిల్దార్ గారికి పై అంతస్తు మేనేజింగ్ కమిటీ వారికీ హ్యాండోవర్ అప్పగించాలని వినతి పత్రాన్ని సమర్పించామని నయీమ్ ఖురేషి పేర్కొంటూ కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు కుల మతాలకు అతీతంగా శుభకార్యాలకు ఫంక్షన్ హాల్ వినియోగించుకోవాలని నిరుపేద కుటుంబాలకు మరియు సోషల్ అవేర్నెస్ కార్యక్రమాలకు కేవలం రూ.3 వేలు చెల్లించి వినియోగించుకోవాలని కోరారు. ప్యూన్ బస్తి షాదీఖానా కూడా వినియోగంలో ఉందని త్వరలో పూర్తి వినియోగంలోకి వస్తుందని శుభకార్యాలకు పెళ్లిళ్లకు ముస్లిం సోదరులకు మహిళా ఇస్లామిక్ ఇస్తమాలకు అవసరం ఉన్నవాళ్లు పూర్తి ఉచితంగా వినియోగించుకోవాలని నయీమ్ ఖురేషి కోరారు. దీంతోపాటు కొత్తగూడెం మొర్రేడు వాగు వద్ద ఉన్న ఖాబ్రాస్తాన్ స్మశాన వాటిక కు సిసి రోడ్డుకు సంబంధించి రు.20 లక్షలు నిధులు మ్మెల్యే కూనంనేని మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి అన్న సాబీర్ పాషా గారి చొరువతో మంజూరు అయ్యాయని అతి త్వరలో సీసీ రోడ్డు పనులు ప్రారంభమవుతాయని ఖురేషి ఈ సందర్భంగా తెలుపుతూ మ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సాబీర్ పాషా గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎండీ జుబైర్ మరియు సెక్రటరీ మహమ్మద్ షరీఫ్ . కోశాధికారి జావేద్ సాటే ఎండి అమీర్ ఖాద్రి,గౌస్ , బాబ్జాని ఖాన్, ఎండి. జమాల్, మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల ముందు సిగరెట్ గుట్కా విక్రయాన్ని ఆపండి

• డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టండి
• ఎస్ కే,ఫహీమ్ దాదా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 10 జూలై /అక్షరం న్యూస్ : అఖిల భారత యువజన సమైక్య ఆధ్వర్యంలో గురువారం నాడు విద్యాసంస్థల ముందు విక్రయిస్తున్న గుట్కా, సిగరెట్, పాన్ పరాగ్ వివిధ మత్తు ద్రవ్యాలను విక్రయించకుండా చూడాలని కొత్తగూడెం డీఎస్పీ పిటీషన్ రూపంలో మెమోరన్నం ఇవ్వడం జరిగింది. అనంతరం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కే,ఫహీమ్ దాదా మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలని యువజన విద్యార్థులకు పిలుపునిచ్చారు, అదేవిధంగా విద్యాసంస్థల ముందు సిగరెట్స్, గుట్కా పాన్ పరాక్ వంటి మత్తు ద్రవ్యాలను విక్రయించడం వల్ల విద్యార్థులు తెలిసి తెలియని వయసులో వాటికి ఆకర్షితులై జీవితాలను ఆగం చేసుకుంటున్నారని, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యాసంస్థల ముందు అమ్ముతున్న షాపులపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఇష్టానుసారంగా, బస్తీలలో బెల్ట్ షాపులు విపరీతంగా పెరిగిపోయాయని 24 గంటలు బెల్టు షాపుల్లో మద్యపానం విక్రయిస్తూ యువత జీవితాలతో ఆటలాడుకుంటూ యువతకు భవిష్యత్తు లేకుండా చేస్తున్న బెల్టు షాపులను తొలగించాలని ఈ దేశ భవిష్యత్తు విద్యార్థి యువకులేని వారిని చెడు మార్గంలో పోనియకుండా ఆపే బాధ్యత మనందరిపై ఉందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఖయ్యూమ్, ఉపేందర్, సురేష్, రణధీర్, బానోత్ శ్రీను, వంశీ, తదితరులు పాల్గొన్నారు

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభము చేసిన ఎమ్మెల్యే

• చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి /కరీంనగర్,జులై 10 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండలంలో శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో భాగంగా చొప్పదండి మున్సిపాలిటీ ద్వారా కొనుగోలు చేసిన ఇంటింటి నుండి తడి చెత్త పొడిచెత్త సేకరించే 40 లక్షల రూపాయల విలువ గల ఐదు నూతన వాహనాలను ప్రారంభించడంతో పాటు, జవహర్ నవోదయ విద్యాలయంలో 15 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినారు.అనంతరం విద్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్నకొండ గ్రామంలో ఎమ్మెల్యే నిధులతో మడేలయ్య స్వామి గుడి వద్ద నూతనగా ఏర్పాటు చేసిన బోర్ మోటార్, రాజన్నల కులస్తుల గొర్రె మేకల సహకార మార్కెట్టులో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైటును ప్రారంభించి బస్టాండ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. గురుపౌర్ణమి పురస్కరించుకుని మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు మెగా ఆధార్ క్యాంపను అధిక సంఖ్యలో సద్వినియోగపరచుకున్న ప్రజలు..

• అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 10 జూలై/ అక్షరం న్యూస్ : కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మెగా ఆధార్ క్యాంపును రెండవ రోజు కొత్తగూడెం, పాల్వంచ, లక్ష్మీదేవి పల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, జూలూరుపాడు మరియు చంద్రుగొండ మండలాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున క్యాంపు ను సందర్శించి ఆధార్ వివరాల నవీకరణ, చిన్నపిల్లల బయోమెట్రిక్ నమోదు, చిరునామా మార్పులు, మొబైల్ నెంబర్ అనుసంధానం తదితర సేవలను వినియోగించుకున్నారని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా ఆధార్ క్యాంపుకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని, ఆధార్ సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున ప్రజలు క్యాంపును సందర్శిస్తున్నారని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో రేపు మధ్యాహ్నం ఒంటిగంట వరకు మెగా ఆధార్ క్యాంప్ ను నిర్వహించడం జరుగుతుందని, కావున ప్రజలు సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో వనమహోత్సవం



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ జులై 10/ అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధి లోని గండి మాసానిపేట జిల్లాపరిషత్ ఉన్న త పాఠశాలలోవనమహోత్సవకార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో భాగంగా పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు రాజులు అటవీ శాఖ అధికారులు విద్యార్థులతో కలిసి పాఠ శాల ఆవరణలో 20 మొక్కలను నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృ తిని ప్రేమిస్తూ పరిరక్షిస్తూ ప్రకృతితో కలిసి జీవనం సాగిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరమణ సుభాష్ సాయిలు మురళి ఆనంద్ రాధిక అటవీ శా ఖ అధికారి విక్టర్ బీట్ ఆఫీసర్లు విద్యార్థు లు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన



కామారెడ్డి జిల్లా /ఎల్లారెడ్డి/ జూలై 10/ అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలోని 6వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల ని ర్మాణ పనులను మాజీ జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సీనియర్ నాయకుడు షేక్ గయాజుద్దీన్ గురువారంపరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధి దారులు ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని నిర్మాణం జరుగుతున్న క్ర మంలోడబ్బులుఅందుతాయని సూచించారు సంబంధిత అధికారులుకూడా పనులు పూర్తయిన వెంటనే బేస్మెంట్ బిల్లులను వెనువెంటనే లబ్ధిదారులకు అందేలా చూడా లని కోరారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట లబ్ధిదారులు కాలనీవాసులు ఉన్నారు

## సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి గా భాధ్యతలు స్వీకరించిన టి. మహేష్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 10 (అక్షరంన్యూస్)

ఖమ్మం సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి గా టి. మహేష్ గురువారం భాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయం లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ల అమలు

• తర్వాతే స్థానిక ఎన్నికలు...
• మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం 0స్టాఫ్ రిపోర్టర్ జూలై 10 (అక్షరంన్యూస్)

తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్ల అమలు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. 'ఇప్పటి వరకు క్యాబినెట్ ఆమోదించిన అంశాల అమలుపై సమీక్ష చేశాం. దేశానికే ఆదర్శంగా కులగణన చేశాం. బీసీలకు రాజకీయంగా 42% రిజర్వేషన్లు ఇస్తామని గతంలో హామీ ఇచ్చాం. అందుకు అనుగుణంగా అసెంబ్లీలో బిల్లు ఆమోదించాం. త్వరలోనే ఆర్డినెన్స్ ద్వారా చట్టాన్ని సవరిస్తాం' అని తెలిపారు.

## ఎల్లారెడ్డి ఆర్ డి ఓ గా బాధ్యతలు చేపట్టిన పార్థసింహారెడ్డి



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ జూలై 10/ అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి ఆర్ డి ఓ గా పా ర్థ సింహారెడ్డి గురువారం బాధ్యతలు చేప ట్టారు ఇప్పటివరకు కామారెడ్డి ఆర్ డి ఓ వీణ ఇంచార్జ్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నందున ఎల్లారెడ్డి ఆర్ డి ఓ గా నారాయ ణపేట నుండి ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చి బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భం గా మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# పెండింగ్ ఫీజులు రీయంబర్స్ మెంట్స్

# స్కాలర్ షిప్స్ తక్షణమే విడుదల చేయాలి...





- ఆర్థిక ఇబ్బందులు ఉంటే విద్యార్థుల ఫీజులు బకాయిలు ఎందుకు ఉన్నాయి.?మీ మంత్రులు, ఎమ్మెల్యేలు జీతాలు ఎందుకుండవు.?
- ఖమ్మం జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ఉండి జిల్లాకు ఒరిగింది ఎమిటి?
- తక్షణమే స్కాలర్ షిప్స్ మరియు
- ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలి...
- లేకపోతే జిల్లా మంత్రులను అడ్డుకుంటాం...
- దద్దమ్మ ప్రభుత్వం, సన్యాసి ప్రభుత్వం అన్న రేవంత్ రెడ్డి ఫీజులు విడుదల చేయకుండా దద్దమ్మ ప్రభుత్వం అనిపించుకున్నాడు.
- స్కాలర్ షిప్స్,ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయకుంటే "ఛలో హైదరాబాద్ " ..
- ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ధర్నాకు భారీగా తరలివచ్చిన విద్యార్థులు, భారీ ప్రదర్శన, ధర్నా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు.

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 10 (అక్షరంన్యూస్)

ఖమ్మం: తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన పెండింగ్ ఫీజురీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ధర్నా కంటే ముందు విద్యార్థి మహా ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్ ఎదుట బైఠాయించి మా స్కాలర్ షిప్స్ మాకు ఇవ్వాలి, స్కాలర్ షిప్స్ బిక్ష కాదు మా హక్కు అంటూ నినాదించారు. లిఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు "పోనుకుల సుధాకర్" అధ్యక్షన జరిగిన మహా ధర్నాలో ఎస్ఎఫ్ఐ "రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు" మాట్లాడుతూలి రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004 లో ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని నాటి ప్రభుత్వం తీసుకుని వచ్చింది. ప్రభుత్వమే సామాజికంగా, ఆర్థికంగా వెనుక బడిన వర్గాల విద్యార్థులకు డిగ్రీ మరియు ప్రొఫెషనల్ కోర్సులు, యూనివర్సిటీ విద్య చదువుతున్న విద్యార్యులకు ఈ ఫీజును చెల్లిస్తుంది. తెలంగాణ రాష్ట్రంగా విభజన చెందినా తర్వాత ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని మార్చాలని చూసింది. విద్యార్థుల ఉద్యమించటంతో వెనక్కు తీసుకుంది. 2014 నుండి 2018 వరకు ఫీజులు చెల్లించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం 2019- 20 విద్యాసంవత్సరం కొంత బకాయిలను ఉంచింది. అప్పటి నుండి రాష్ట్రంలో 2024 వరకు సుమారు 5358 కోట్ల స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు ఇతర స్కీం లకు వాడుకుంది. విద్యార్థులకు ఒక్క పైసా చెల్లించకుండా వారి చదువుల నుండి మధ్యలోనే డ్రాప్ అయ్యే చర్యలకు పూనుకుంది. బిఆర్ఎస్ పాలనలో ఫీజు బకాయిలు ఇవ్వలేదని, ఈ పథకాన్ని తీసుకుని వచ్చింది మా కాంగ్రెస్ అని మేం అధికారంలోకి వస్తే ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామని, మరింత అభివృద్ధి చేసి అందరికి బకాయిలు లేకుండా ఇస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టో లో హామీని ఇచ్చింది.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఫీజుల బకాయిలు చెల్లించలేదు. పైగా ఆర్థిక పరిస్థితి బాగా లేదని బుకాయిస్తుంది. ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ పథకానికి సవరణలు చేసి ముందు విద్యార్థుల డబ్బులు పెట్టి చదువుకోవాలని తర్వాత మేము ఫీజు రీయింబర్స్ చేస్తామని వాదిస్తోంది. ఈ పథకం కింద రాష్ట్రంలో 13 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులు చదువుతున్నారు. వారికి గత ప్రభుత్వాల బకాయి, కాంగ్రెస్ ఇవ్వాల్సిన నిధులు కలిపి 8,158 కోట్లు నిధులు ఇవ్వాలి. ప్రైవేట్ కళాశాలలు, విద్యాసంస్థలు విద్యార్థులకు ఫీజులు ప్రభుత్వం ఇవ్వడం లేదని పేరుతో విద్యార్థుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారు. తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నారు. విద్యార్థుల ఫీజులు చెల్లిస్తేనే పరీక్షలు నిర్వహిస్తామని చెప్పి యూనివర్సిటీలో పరీక్షలు బంద్ చేసి మరీ నిరసనలు చేశారు. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లు మూత పడ్డాయి. ఉస్మానియా, కాకతీయ లాంటి రాష్ట్ర యూనివర్సిటీలు, చివరకు సెంట్రల్ యూనివర్సిటీలో చదివే విద్యార్థులు కూడా తమ చదువులను మధ్యలో డ్రాప్ చేస్తున్నారు. ముందు విద్యార్థులు కట్టాలని తర్వాత విద్యార్థి అకౌంట్ లో నిధులు వేస్తామని పేరుతో నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం తప్పుకుంటుంది. విద్యార్థులు తమ ఫీజులు విడుదల చేయాలని నిరసనలు చేస్తున్నారు. రోడ్ల పైకి వస్తున్నారు. హక్కులు అడుగుతున్న విద్యార్థుల పై పోలీసులు అరెస్టు చేసి కేసులు పెడుతున్నారు. వేలాది మంది విద్యార్థులు రోడ్లపైకి వచ్చి తమ ఫీజులను ఇవ్వాలనీ పోరాడుతున్నారు. అయినా ప్రభుత్వం విద్యార్థులుగోడును వినడంలేదు. ప్రత్యర్థులను సన్యాసులు, దద్దమ్మలు అని. తిట్టె రేవంత్ రెడ్డి ఫీజులు ఇవ్వకుండా దద్దమ్మ అయ్యారని ఫీజులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు బకాయిలు ఇవ్వమంటే ఆర్థిక పరిస్థితులు బాగాలేదని. చెప్పిన ముఖ్యమంత్రి మరి ఎమ్మెల్యేలు, మంత్రులకు జీతాలకు డబ్బులు ఏలా వస్తున్నాయని ఆరోపించారు. తక్షణమే ఫీజులు విడుదల చేయకుంటే " ఛలో హైదరాబాద్" కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి ఉపయోగం లేదు ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శి తుడుం ప్రవీణ్. ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఉండి కూడా ఈ జిల్లాకు చేసిందేమి లేదని విద్యార్థులు ఫీజులు ఇవ్వాల్సిన భాద్యత తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ అన్నారు. ఫీజులు విడుదల చేయకుండా వ్యవరిస్తే జిల్లాలో మంత్రులను ఏక్కడకక్కడ అడ్డుకుంటామని తెలిపారు.విద్యార్థులు అంతకు ముందు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వి.రాజు, జిల్లా సహాయ కార్యదర్శి డి.వెంకటేష్, జిల్లా నాయకులు వరుణ్, హారిష్, మణికంఠ,వినోద్, సుశాంత్, సాయికుమార్, ప్రేమ్ కుమార్, సుకన్య, ప్రవళిక, భాను, త్రినాథ్,మనోజ్, శశాంక్, సాయి, కార్తీక్,నవీన్, సాత్విక, శ్రీలత, నవ్య ,భవాని, రమ్య తదితరులు పాల్గొన్నారు.



# సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి






- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ప్రతి రోజు 40 ఏసికే సీఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యంగా పని చేయాలి..
- సీఎంఆర్ రైస్ డెలివరీపై రైస్ మిల్లర్లతో
- సమీక్షించిన అదనపు కలెక్టర్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 10 (అక్షరంన్యూస్)

సకాలంలో సీఎంఆర్ రైస్ డెలివరీ రైస్ మిల్లర్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, సీఎంఆర్ రైస్ డెలివరీపై రైస్ మిల్లర్లతో గురువారం సమీక్షించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి 2024-25 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి పెండింగ్ 36 అండర్ టేకింగ్స్ రైస్ మిల్లుల నుంచి మూడు రోజుల్లో రావాలని అన్నారు. అండర్ టేకింగ్స్ రాని రైస్ మిల్లులకు సీఎంఆర్ ఆపాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖరీఫ్ సీజన్ పెండింగ్ 45 ఏసికే రైస్ డెలివరీ రైస్ మిల్లర్లు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 2024-25 పెండింగ్ ఖరీఫ్ 45 ఏసికే వారం, పది రోజులలో వస్తాయని, సరఫరా చేసేందుకు రైస్ మిల్లర్లు సన్నద్ధం కావాలని అన్నారు. రబీ సీజన్ సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీ ప్రారంభించాలని, ప్రతి బాయిల్డ్ రైస్ మిల్లు నుంచి రోజు 2 ఏసికే, రా రైస్ మిల్లు నుంచి 1 ఏసికే చోప్పున మన జిల్లాలో ప్రతి రోజు 40 ప్లస్ ఏసికే సీఎంఆర్ రైస్ డెలివరీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. 2025-26 సీజన్ ఖరీఫ్, రబీ నుంచి బ్యాంకు గ్యారంటీ 10 శాతం ఇచ్చేలా చూడాలని అన్నారు.ఎఫ్.సి.ఐ. ప్రతినిధులు ప్రతి రోజు రైస్ డెలివరీ నిర్దేశిత లక్ష్యాల ప్రకారం తీసుకునేలా చర్యలు తీసుకుంటామని, అవసరమైన మేర స్పేస్ ఎఫ్.సి.ఐ. కేటాయించేలా చూస్తామని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మిల్లుల వారీగా పెండింగ్ రైస్ డెలివరీ సంబంధించి సమీక్ష నిర్వహించి త్వరగా రైస్ డెలివరీ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, ఏ.ఎం.ఓ. మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, కార్యదర్శి, ప్రతినిధులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య రైతుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు.. అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

- భీమా, కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరి
- అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్తాం..







ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 10 (అక్షరంన్యూస్)

మత్స్య రైతుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.లిఅదనపు కలెక్టర్, జాతీయ మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.లిఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలి మత్స్య రైతుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మత్స్య రైతుల సాధక బాధకాలను సుదీర్ఘంగా చర్చించారు. లిమత్స్య రైతులకు భీమా, కిసాన్ క్రెడిట్ కార్డు మంజూరు, ఇతర సదుపాయాల కల్పన అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. భారతదేశంలో 3 సంవత్సరాలకు సరిపడా ఆహార ఉత్పత్తుల నిలువ సామర్థ్యం కలిగి ఉన్నామని అన్నారు. రైతులు దేశానికి వెన్నెముక అని యువత కూడా రైతాంగం వైపు ఆసక్తి చూపాలని అన్నారు.లి ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శివ ప్రసాద్, సంబంధిత అధికారులు, మత్స్య రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జీవదాన్ పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమం







కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ జూలై10/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధి లోని జీవధాన్ హైస్కూల్ లో అటవీశాఖ ఆ ధ్వర్యంలో గురువారం వన మహోత్సవ కా ర్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఎల్లారెడ్డి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చరణ్ తేజ తనసిబ్బంది పాఠశాల సిబ్బంది విద్యార్థులతో కలిసి మొక్కలునా టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు మొక్కల పెంపకం తోనే మానవ మనుగడఆధారపడి ఉం టుందన్నారు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ ఎంపీడీవో ప్రకాష్ ఇంచార్జ్ ఎం ఇ ఓ రాజులు జీవదాన్ హైస్కూల్ ఫాదర్ జోబిష్, బాబు పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది అటవీశాఖ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# హత్య కేసులో ముగ్గురికి జీవిత ఖైదు- జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి.



**వికారాబాద్, జులై 10,అక్షరం ప్రతినిధి:**
భూతగాధలో ఓ వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితులకు గురువారం జిల్లా న్యాయమూర్తి సున్నం శ్రీనివాస్ రెడ్డి జీవిత ఖైదు విధించినట్లు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. 2015 సంవత్సరం లో పరిగి పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నంబర్ 142/2015 ,అండర్ సెక్షన్ హత్య (సెక్షన్ 302 ఐపీసీ) హత్యాయత్నం (సెక్షన్ 307 ఐపీసీ) ల క్రింద నమోదైన కేసులో ముగ్గురు నిందితులకు వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి గురువారం సెక్షన్ 302ఐపీసీ (హత్య) లో నిందితులకు ఒక్కొకరికి జీవిత ఖైదు, 3000 రూపాయల జరిమానా 307 ఐపీసీ(హత్యాయత్నం) ఆర్ డబ్ల్యూ 34 లో నిందితులకు ఒక్కొకరికి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 2000రూపాయల జరిమానా (జరిమానా చెల్లించని పక్షంలో మరో 6 నెలల సాధారణ జైలు శిక్షను అనుభవించవలసి ఉంటుంది) విధించడం జరిగింది అని జిల్లా ఎస్పీ శ్రీ కె.నారాయణ రెడ్డి.పరిగి మండలం బొంపల్లి గ్రామస్తుడైన ముద్దమ్ శ్రీనివాస్ ను పాత భూమి గొడవలు మనసులో పెట్టుకొని తేది 17.07.2015 రోజున వారి పాలివరైన ఏ1: ముద్దం గోపాల కృష్ణయ్య అలియాస్ కృష్ణయ్య, ఏ2: నిదూరం అంజిలయ్య, ఏ3: నిదూరం నరసమ్మలు, ముద్దం శ్రీనివాస్ పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణ పూర్ గ్రామం లో తమకు ఉన్న పొలం లో పని చేస్తుండగా నిందితులు వచ్చి భూమి విషయం లో గొడవపడి ముద్దమ్ శ్రీనివాస్, ఆయన తండ్రి ని ఇనుప కర్రు, కట్టెలతో కొట్టగా ఫిర్యాదు దారుని బావ అయిన ముద్దం శ్రీనివాస్ అక్కడికక్కడే చనిపోయినాడు అని పిర్యాదుమేరకు అప్పటి పరిగి ఎస్ఐ వై. నాగేశ్ రెండవ దర్యాప్తు అధికారిగా అప్పటి పరిగి సిఐ పి. ప్రసాద్ ఇ కేసులో దర్యాప్తు పూర్తి చేసి జిల్లా కోర్ట్ నందు చార్జ్ షీట్ సమర్పించగా జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి డా. ఎస్. శ్రీనివాస్ రెడ్డి వాదోపవాదనలు విన్న తర్వాత నిందితులకు శిక్ష విధించడం జరిగిందన్నారు.ఈ తీర్పు నేరస్తులకు ఒక హెచ్చరికగా నిలుస్తుందని, నేరాలకు పాల్పడిన వారికి శిక్ష తప్పదని ఈ తీర్పు రుజువు చేస్తుందని వారు పేర్కొన్నారు

# నిరుపేదలకు వరం ఇందిరమ్మ గృహాలు



**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/జూలై 10(అక్షరం న్యూస్)**
కొత్త గూడ మండలం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదవాడికి సొంత ఇల్లు ఉండాలని మహా సంకల్పం తో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశ పెట్టడం జరిగింది తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ మరియు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ ధనసరి అనసూయ సీతక్క గారు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య సూచనలు మేరకు కొత్తగూడ మండలం లోని కర్నగండి గ్రామం లో గురువారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధికార అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులు తో కలిసి ఇండ్ల కు ముగ్గు పోయడం జరిగింది ఈ కార్యక్రమం లోతిరుమల, మాజీ వైస్ ఎంపీపీ కడబోయిన జంపయ్య,గ్రామ పెద్దలు మద్దెల ఇద్దయ్య, యాకయ్య, నరేష్, అశోక్, జ్యోతి, లబ్ధిదారులు పూనెం శాంత, బంగారి సుగుణ, గట్టి సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు,,

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కొయ్యడ పృధ్వి కుమార్



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జులై 10:**
ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన కడారి నరేష్ కుటుంబ సభ్యులను మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొయ్యడ ప్రభాకర్ లక్ష్మి తనయుడు కొయ్యడ పృధ్వి కుమార్ గురువారం ఆ కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందించి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని అందించారు ఈ కార్యక్రమంలో బిర్రు ప్రవీణ్,కడారి నాగేష్,కడారి వెంకటయ్య కడారి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇంచార్జి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్ రెడ్డి ని, మర్యాదపూర్వకంగా కలిసిన...

## ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి
## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్
## వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 10 /వైరా (అక్షరంన్యూస్)**



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏఐసిసి కార్యదర్శి సిడబ్ల్యుసి శాశ్వత సభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్ రెడ్డి ని, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి ని, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ వారితో పాటు వైరా, కొణిజర్ల, సింగరేణి, జూలూరుపాడు, ఎన్కూర్, మండలాల నాయకులు శీలం వెంకట నర్సిరెడ్డి, వడ్డే నారాయణరావు, తలారి చంద్ర ప్రకాష్, మంగీలాల్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనుమోలు కృష్ణార్జున్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మరియు కట్ల రంగారావు, బొర్రా రాజశేఖర్, దొబ్బల సౌజన్య, పగడాల మంజుల, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, శీలం చంద్రశేఖర్ రెడ్డి, చెరుకుమల్లి రవి, వీరంశెట్టి సీతారాములు, యడ్లపల్లి సంతోష్, కమతం రేణుక, కట్ల సంతోష్, వెన్నం వెంకట కోటిరెడ్డి, జిల్లా మహేష్, మేదరి వీర ప్రతాప్ (టోనీ), బోళ్ళ రమేష్, షేక్ తాజుద్దీన్, తోటకూరి రాంబాబు, గరిడేపల్లి కిషోర్, తెళ్ళురి వీరయ్య కార్యకర్తలు తదితరులు కలిశారు.

# విద్యార్థుల కు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

## గొట్టిముక్ల అంగన్వాడీ సెంటర్,,జడ్పీఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ.
## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.
## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్, జులై 10,అక్షరం ప్రతినిధి:**
వికారాబాద్ మండలం గొట్టి ముక్కుల గ్రామము లోని అంగన్వాడి సెంటర్ ను, జిల్లా పరిషత్ హై హైస్కూల్ ను జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడి సెంటర్లో పిల్లలు ఎంతమంది, ప్రతి రోజు సెంటర్ కు వస్తున్నారా, పిల్లలకు గుడ్లు, పాలు ఇస్తున్నారా, బాలమృతం ఫ్లష్ ఇస్తున్నారా, వికలాంగులు, తీవ్ర మైన, అతితీవ్రమైన పోషక లోపం ఉన్న పిల్లలు ఎంత మంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాజరు రిజిష్టర్ ను పరిశీలించి పిల్లలకు యునిఫామ్స్ వేసి, చార్ట్ పై రాసి పిల్లల్లతో చదివించాలని సూచించారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లో చదువుతున్న పదవ తరగతి, ఎనిమిదవ తరగతి క్లాసు రూమ్ లను పరిశీలించి విద్యార్థిని ,విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. ఇంగ్లీష్ , హింది సబ్జెక్టుల వారీగా వివరాలు అడిగి తెలుసుకొని, ఇంగ్లీష్ పై పట్టు ఉండాలని, విద్యార్థులు మంచిగా చదువుకొని పోటీ తత్వంలో ముందుకు వెళ్లాలని , మంచిగా చదువుకోని తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులతో కలిసి మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులు ఉండే గదులను, మరుగు దొడ్లన పరిశీలించారు. వంట గదిని కొత్తగా నిర్మాణమైన డైన్నింగ్ హాలు ని పరిశీలించి, వంట తయారు చేసే విధానాన్ని స్వయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి, స్టోర్ రూం లో ఉన్న బియ్యం ను, వంట సరుకులను స్వయంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారము బోజనము అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నిమౌళిక వసతులు కల్పించాలన్నారు , పాఠశాల లలో పెండింగ్ పనులు వుంటే త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.





కలెక్టర్ తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఎంఇ ఓ బాబు సింగ్, ప్రదాన ఉపాధ్యాయుడు శివ కుమార్, అంగన్వాడి టీచర్ లక్ష్మి, తదితరలు ఉన్నారు.

# మహిళ మెడ నుంచి రెండు తులాల బంగారు గొలుసును లాక్కెళ్లిన దుండగులు

## సంఘటన స్థలాన్ని పరిశీలించిన వేస్ట్ జోన్ డిసిపి



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్)జూలై 10:**
ఇంటి ముందు ఉన్న గడ్డిని తొలగిస్తున్న మహిళ మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసును గుర్తు తెలియని ఇద్దరు దుండగులు బలవంతంగా లాక్కెళ్లిన సంఘటన మండలంలోని ని డిగొండలో గురు వారం చోటు చేసుకుంది. నిడిగొండ గ్రామానికి చెందిన పెద్దగోని సుజాత వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన ఉన్న సర్వీస్ రోడ్డు సమీపంలో ఉన్న తన ఇంటి ముందు ఏపుగా పెరిగిన గడ్డిని తొలగిస్తుండగా, వరంగల్ నుండి జనగామ వైపుకు మోటారు సైకిల్ పై వెళు న్న ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆకస్మాత్తుగా బైకు అపి సుజాత మెడ లో ఉన్న రెండు. తులాల బంగారు గొలుసును బలవంతంగా లాక్కొని పారిపోయారు గొలుసును బలవంతంగా లాక్కొని వెళ్లడంతో కింద పడిపోగా సుజాతకు వీపుపై గాయాలయ్యాయి. క్షణాల్లో జరిగిన సంఘటన నుంచి తేరుకున్న సుజాత దొంగ దొంగ అన్నీ అరచినప్పటికి అప్పటికే వారు మోటారు సైకిల్పై కనిపించకుండ పారిపోయారు. చైన్ స్నాచింగ్ సమాచారం తెలుసుకున్న జనగామవెస్ట్ జోన్ డిసి పి రాజమహేంద్ర నాయక్, స్టేషన్ ఘనాపూర్ ఏసిపి భీంశర్య సంఘటన స్థలాన్ని సందర్శించి స్థానికుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు, చైన్ల దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు, బాధితులకు ఫిర్యాదును నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# అనంతగిరిలో అంగరంగ వైభవంగా చిన్న జాతర పెరుగు బసంతం

## అనంత పద్మనాభ స్వామికి పట్టు వస్త్రాల సమర్పించిన స్పీకర్
## అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**వికారాబాద్, జులై 10,అక్షరం ప్రతినిధి:**
వికారాబాద్ జిల్లా పరిధిలోని అనంతగిరి అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో గురువారం గురుపౌర్ణమి పర్వదినం ఆషాడ మాసం సందర్భంగా పెరుగు బసంతం( చిన్న జాతర) కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అనంత పద్మనాభ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అర్చకులచే వేద ఆశీర్వచనం తీసుకొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అశేష జన వాహిని సమక్షంలో జరిగిన పెరుగు బసంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనతోపాటు వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.





# నిరుద్యోగులు రోడ్డెక్కారు..

## తక్షణమే ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ... ..ఫ్లకార్డులు పట్టుకుని నిరసన...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 10 (అక్షరంన్యూస్)**
7404 జీపిఓ పోస్టులను నిరుద్యోగులకు భర్తీ చేయాలని ఉదయం ఖమ్మం జిల్లా గ్రంథాలయం ఎదుట ఫ్లకార్డులు పట్టుకుని నిరసన చేపడుతూ... తక్షణమే ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం జిల్లా కేంద్ర గ్రంథాలయం ఎదుట అభ్యర్థులు బైఠాయించి ఆందోళన దిగారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకం గా నినాదాలు చేశారు. పదోన్నతుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు రోడ్డెక్కారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని విద్యార్థులు కోరుతున్నారు.
ఈ కార్యక్రమంలో కొండలరావు నరేష్ యాదవ్ సిద్దు యాదవ్ దరిపల్లి వీరబాబు భీమారావు అజయ్ కుమార్ మధు లత స్వప్న ఈశ్వరి రమేష్ నిరుద్యోగులు. తదితరులు పాల్గొన్నారు....

# కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు చల్లా వంశీ చందర్ రెడ్డి ని కలిసిన..

## - టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు.

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 10 /వైరా (అక్షరంన్యూస్)**





ఖమ్మం సంజీవరెడ్డి భవన్ కాంగ్రెస్ కార్యాలయం నందు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీ చంద్ రెడ్డిని టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, కాంగ్రెస్ పార్టీ నాయకుల కట్ల సంతోష్, కట్ల నాగరాజు, రేచర్ల నాగేశ్వరరావు, బండ్ల కృష్ణ తదితరులు కలిసి కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో సమయంలో పార్టీని అంటిపెట్టుకొని ఉన్నవారికి పార్టీ మరియు ప్రభుత్వ పదల్లో అవకాశం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇటీవల పిసిసి ప్రధాన కార్యదర్శిగా క ట్ల రంగారావుకి చల్లా వంశీచంద్రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఈనెల 13న ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి పెద్దపట్న బ్రహ్మోత్సవాలు





**ఓదెల/ పెద్దపల్లి జులై 10(అక్షరం న్యూస్)**

పెద్దపల్లి జిల్లాలోని అతి పెద్ద శైవ పుణ్యక్షేత్రం ఆయన శ్రీ ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి పెద్ద పట్నం బ్రహ్మోత్స వాలు ఈనెల 13న నిర్వహించ నున్నారు ఈ బ్రహ్మోత్సవాలకు వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారి ని దర్శించుకుంటారు స్వామి వారి పెద్ద పట్న బ్రహ్మోత్సవాలను కనులారా చూసి పెద్ద పట్నం పై శివసత్తులు పూనకాలతో గజ్జల లాగులతో గంతులు వేస్తారు ఈ పెద్దపట్నం బ్రహ్మోత్సవం సందర్భంగా 13 తారీకున ఆదివారం ఉదయం 9 గంటల నుండి గణపతి పూజ పుణ్యవచనము మంటప స్థానము వీరభద్ర ఆరాధన నిర్వహిస్తారు అనంతరం రాత్రి 7 గంటలకు భ్రమరాంబ వాహనాన్ని తీసుకువస్తారు అనంతరం అగ్నిగుండ ప్రజ్వలన చేసి పెద్ద పట్టణం ఒగ్గు పూజారులతో పెద్దపట్నాన్ని వేస్తారు అనంతరం స్వామివారి జీవిత చరిత్రను కథ రూపంలో చెప్తారు సోమవారం ఉదయ ఐదు గంటలకు అగ్నిగుండం భక్తులు దాటుట నిర్వహిస్తారు అనంతరం దక్షయగా కథ శ్రావణం నిర్వహిస్తారు

## ఇందిర మహిళ శక్తి సంబరాలలో కళాజాత బృందాల ప్రచారాలు



**ఓదెల/ పెద్దపల్లి, జూలై 10 (అక్షరం న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి సంబరాలల్లో భాగంగా మండల కేంద్రం ఓదెలలో గురువారం ప్రభుత్వ కళాజాత బృందాలు ప్రచారాన్ని చేపట్టారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇస్తున్న వడ్డీలేని రుణాలతోపాటు మహిళలకు ప్రమాద బీమా, కుట్టు మిషన్ కేంద్రాలు, సోలార్ ప్లాంట్స్, పెట్రోల్ పంపులు ,ఆర్టీసీ బస్సులు ,మార్కెట్ సెంటర్లు ,15 సంవత్సరాలు పైబడిన వారితోపాటు వృద్ధులను, వికలాంగులను మహిళా సంఘాలలో చేరచుటకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తున్న తరుణంలో వారిని సంఘ సభ్యులుగా చేర్పించడం పై మహిళా శక్తి ప్రత్యేక కృషి చేస్తుందని కళాజాత ప్రచార బృందాలు ప్రజలకు అవగాహన కల్పించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రం నుండి ప్రభుత్వ కళాజాత ప్రచార బృందాలు మండల కేంద్రం ఓదెలలో ఇందిరా మహిళ. శక్తి సంబరాలు పై ప్రజలకు పూర్తిస్థాయిలో ఆహ్వాన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏపిఏం లతా మంగేశ్వరి తో పాటు సీసీలు దొడ్డ విజయ, మారెళ్ళ శ్రీనివాస్, మండల సమైక్య కార్యదర్శి అనూష విఓఏలు అనిత, రమ,ప్రణీత, పద్మ, లావణ్య లతోపాటు మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఈవో పై దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలిపిన ఆలయ ఉద్యోగులు



**ఓదెల/పెద్దపల్లి జులై 10(అక్షరం న్యూస్)**

ఇటీవల భద్రాచలం ఈవో రమాదేవి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ మల్లికార్జున ఆలయం ముంగిట నిరసన వ్యక్తం చేసిన ఆలయ ఉద్యోగులు ఆలయ భూములను పరిశీలించడానికి వెళ్లిన ఈవో పై దాడి చేయడం హేమమైన చర్యని ఉద్యోగుల కు భద్రత లేకపోవడం శోచనీయమని దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి సదయ్య కుమారస్వామి భూమయ్య రాజయ్య శ్రీనివాస్ తో పాటు ప్రధాన అర్చకులు వీరభద్రయ్య పంచాక్షరి తోపాటు శ్రీనివాసచార్యులు అర్చకులు ఉద్యోగులు రమేష్ మల్లేష్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## గురు పౌర్ణమి సందర్భంగా భీష్మ చారికి సన్మానం



**ఓదెల/పెద్దపల్లి జులై 10 (అక్షరం న్యూస్)**

సదా ఆశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవయవ శరీర దానాలను ప్రోత్సహిస్తూ ఎంతో మందికి అవయవ శరీర దానాలతో పునర్జన్మను ప్రసాదించిన ప్రజా సేవలను గుర్తించి డాక్టర్ భీష్మ చారి కి ఘనంగా శాలువా కప్పి మెమొంటోఅందించిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజా సేవ క్షేత్రంలో సదాశియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంతోమందికి చూపులు ప్రసాదించేందుకు సహకరించి అవయవ దానం చేసి ఎందరో కాపాడిన ఫౌండేషన్ సభ్యుల సేవలు మర్చిపోలేని గని అది ఒక చరిత్రని కొనియాడారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మీరు సారంగం క్యాతం వెంకటేశ్వర్లు ఉత్తనపల్లి వెంకటేశ్వర్లు అల్లం సతీష్ సంతోషిస్తూ అభినందనలు తెలియజేశారు

# ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించాలి



### ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, జూలై-10 అక్షరం న్యూస్**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివి విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించారు.ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు, పల్లె దవాఖానా (సబ్ సెంటర్), మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, లక్కారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, పారుపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, చెంచుల శిథిలావస్థలో ఉన్న ఇండ్లు, అడవి శ్రీరాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఖమ్మం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , ఓడేడు ఖమ్మం పల్లి బీటీ రోడ్డు నిర్మాణ పనులు, ముత్తారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం, ఐకేపీ కేంద్రంలోని చిల్లి సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి మచ్చుపేట గ్రామం లోని ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పల్లె దవాఖాన ద్వారా గ్రామంలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రాథమిక వైద్యానికి అవసరమైన అన్ని రకాల మందులు సిద్ధంగా పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు.పారుపల్లి గ్రామం లోని ఎం.పీ.పీ.ఎస్ పాఠశాలలో నూతన అడ్మిషన్లు కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులు తీసుకున్నారు. పాఠశాలలో నూతన ప్రీ ప్రైమరీ క్లాసును ప్రారంభించారు. అభివృద్ధి కోసం అవసరమైన అదనపు నిధుల ప్రతిపాదనలు అందించాలని అన్నారు. పారుపల్లి ఎంపియూపిఎస్ పీఎం శ్రీ క్రింద ఎంపికైందని, దీని అభివృద్ధికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. చెంచుల ఎస్టీ కాలనీలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను పరిశీలించిన కలెక్టర్ అర్హత ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. అడవి శ్రీరాంపూర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్ లను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా గ్రామాలలోని డిజిటల్ క్లాసుల పనితీరు మరియు ఉపాధ్యాయులు బోధించే బోధనా సరళి నీ పరిశీలించి విద్యార్థులతో డిజిటల్ క్లాసులపై విద్యార్థులు నేర్చుకున్న వాటిని డిజిటల్ క్లాసుల ద్వారా వివరించారు. ఐకేపి కార్యాలయంలో ఏర్పాటు చేసే చిల్లి సెంటర్ ను లాభసాటి గా నడపాలని, మహిళా సంఘాల ద్వారా కారంపొడి తయారు చేసి విక్రయించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డి.ఆర్.డి.ఓ. కాళిందిని, ముత్తారం ఎంపిడిఓ సురేష్, ఐకెపి ఏపిఎం పద్మ, ఏఈ పంచాయతీ రాజ్ జగదీష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై తిరుగుతున్న రెండు కేజీ వీల్స్ ట్రాక్టర్లను పట్టుకున్న ఎస్ ఐ దికొండ రమేష్



**ఓదెల/ పెద్దపల్లి జులై 10 (అక్షరం న్యూస్)**

కేజీ వీల్స్ ట్రాక్టర్లు రోడ్డుపై తిరుగుతే కఠిన చర్యలుకేజీ వీల్స్ ట్రాక్టర్లు రోడ్ల పై తిరగడం నిషేదం. ఎస్ ఐ అన్నారు ఈ సందర్భంగా గురువారం పోత్కపల్లి నుండి మడక మధ్యల ప్రధాన రహదారిపై తిరుగుతున్న కేజీ వీల్స్ ట్రాక్టర్లను గుర్తించి రెండు ట్రాక్టర్లను పట్టుకున్నారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్ల పై తిరుగుతున్న రెండు కేజీ వీల్స్ ట్రాక్టర్లు పట్టుకోవడం జరిగింది అని , పట్టుకున్న కేజీ వీల్స్ ట్రాక్టర్లను స్థానిక ఓదెల తాసిల్దార్ కార్యాలయానికి జరిమానా కోసము పంపించినామని వర్షాకాలం సీజన్ ఆరంభమవుతున్న తరుణంలో ట్రాక్టర్ యజమానులు కేజీ వీల్స్ తో ట్రాక్టర్లను రోడ్లపైకి తేకూడదని, ముఖ్యంగా కోట్ల రూపాయలతో ప్రజల రవాణా సౌకర్యం కోసం నిర్మించబడ్డ తారు రోడ్లపై కేజీ వీల్స్ ట్రాక్టర్లు తిరగడం వల్ల రోడ్లు పూర్తిగా ధ్వంసం అయిపోతున్నాయని, తిరిగి వాటిని అభివృద్ధి పరచడానికి చాలా సమయం పడుతున్నందున ప్రజలు రవాణాకు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ట్రాక్టర్ యజమానులు గ్రహించాలన్నారు. కేజీ వీల్స్ తో రోడ్లపై తిరిగే ట్రాక్టర్ల పై కఠినంగా వ్యవహరించాలని పై అధికారులు ఆదేశాలు ఇచ్చినందువల్ల రాబోయే రోజుల్లో ఈ వ్యవహారంపై అధికార యంత్రాంగం దృష్టి సారించనున్నదని చెప్పారు. ప్రతి గ్రామంలో ట్రాక్టర్ యూనియన్లతో సమావేశం ఏర్పాటు చేసి దండోరా కూడా వేయించనున్నామన్నారు. అయినా సరే ఎవరైనా ట్రాక్టర్ యజమానులు ఇట్టి ఆదేశాలను బేఖాతరు చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే, మొదటిసారి 5000 రూపాయలు, రెండవసారి 10000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, మూడవసారి దొరికిన కేజ్విల్ ట్రాక్టర్లకు 20 వేల రూపాయల జరిమానా విధించడంతో పాటు సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని, తెలిపారు. రోడ్లపైకి వచ్చిన కేజీ వీల్స్ ను వెంటనే జరిమానా విధిస్తూ, సంబంధిత చట్టం కింద కేసులు నమోదు చేపిస్తామని తెలియజేశారు.లి ఈ విషయంలో ట్రాక్టర్ డ్రైవర్లు సహకరించాలని అన్నారు ట్రాక్టర్ డ్రైవర్లు కేజీ వీల్స్ కు పట్టీలు వేయించుకోవాలని తెలియజేశారు ఎవరైనా కేజీ వీల్స్ ట్రాక్టర్లు రోడ్ల పై రోడ్లపై తిరుగుతే సమాచారం ఉంటే వెంటనే పోత్కపల్లి ఎస్ఐ నెంబర్ 8712656514 కు సమాచారం అందించాలని తెలియజేశారు

## ప్రాథమిక చికిత్సలయంలో ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత



**పెద్దపల్లి టౌన్ జూలై 10 అక్షరం న్యూస్**

జిల్లా కోర్టు ఆవరణలో ప్రాథమిక చికిత్సలయం ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల లకిడి భాస్కర్ ప్రెసిడెంట్ బార్ అసోసియేషన్ మరియు అన్నా ప్రసన్న కుమారి డిఎం అండ్ హెచ్ ఓ వారితో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కోర్టు వచ్చిన కక్షిదారులు ఇతరులు కోర్టు సిబ్బంది న్యాయవాదులు ఆరోగ్యపరంగా సమస్యలు ఉన్నట్లయితే ఇక్కడ క్లినిక్ లో ఉచితంగా వైద్య సహాయం అందించబడతదని తెలిపినారు ఈ సందర్భంగా కోర్టు సిబ్బంది న్యాయవాదులు పోలీస్ సిబ్బంది కక్షిదారులు పాల్గొన్నారు

## తల్లాడ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గురువులకు ఘన సన్మానం..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 10 /తల్లాడ (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో గురుపౌర్ణమి సందర్భంగా మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశంలో విద్యాబుద్ధులు నేర్పుతున్న గురువులను భజనలు చేస్తూ మనసుకు ఉల్లాసమే కాకుండా ఆధ్యాత్మికతను పెంపొందించే భజన గురువులను నృత్యాలతో అలరించే నృత్య కళాకారులను సన్మానించాలని పిలుపు నిచ్చారని వారు అన్నారు. గురువారం గురుపౌర్ణమి సందర్భంగా తల్లాడ జెడ్ పి ఎస్ ఎస్ హైస్కూల్ నందు ఉపాధ్యాయురాలు రమాదేవి ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గురువుల పట్ల తమకున్న ఔదార్యాన్ని చాలా చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిలర్ నెంబర్ గాదె కృష్ణారావు, నిన్న బిజెపి నాయకులు యద్దనపూడి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శిలు పెరక కిరణ్, రాయల రమేష్, మండల మహిళా ఉపాధ్యక్షులు నన్నపనేని శారద, కార్యదర్శులు తమ్మిశెట్టి కృష్ణ, చల్లా నరేష్, నాయకులు కటిక నరసింహారావు, కొత్త సత్యనారాయణరెడ్డి, తలప రెడ్డి బసిరెడ్డి, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ 7,95,000/-భీమా చెక్కు అందజేతలి




**నందిపేట్/ నిజాంబాద్ జులై 10 (అక్షరం న్యూస్)**

లినిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల పరిధిలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ నందు కౌల్ పూర్ గ్రామానికి చెందినలి లిగాదారి కమల 3 సంవత్సరాల క్రితం ఏఐపి పాలసీ తీసుకుని అనారోగ్య కారణాల వల్ల మృతి చెందినది ఈ నేపథ్యంలో మృతురాలి కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ 7,95,000/-లి లిరూపాయలను నందిపేట్ ఏఎస్ఐ రియాజ్ మరియు గ్రామ సర్పంచ్ గబ్బర్ సింగ్ చేతుల మీదుగా నామిని అయినటువంటి భర్త గాదారి మొగులయ్య కు అందజేశారు.ఇట్టిలి లికార్యక్రమంలో డీజీఎం సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి జీవిత భీమా ఉండాలి అని భీమ అనేది కుటుంబానికి రక్షణ అని మనిషి లేకపోయినా భీమ రూపంలో కుటుంబానికి కొండంత అండనిస్తాదని అన్నారు .ఈ కార్యక్రమంలో బియ్యం నగేష్ ,బ్రాంచ్ మేనేజర్ అనిల్ గౌడ్ సంజీవ్,ఎంప్లాయిస్ సుధాకర్,అర్జున్లి లిడెవలప్మెంట్ ఆఫీసర్స్ పురంలి లిమోహన్, చిన్నారెడ్డి, రాజశేఖర్, కళ్యాణ్ మరియులి లిసేల్స్ ఆఫీసర్లు వినోద్, ఇస్సపల్లి గంగాధర్,లి లిమొగులయ్య, ప్రసాద్ గౌడ్, మరియు గ్రామ ప్రజలు ప్పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు

### చల్లా వంశీ చందర్ రెడ్డి ని కలిసిన..

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు.



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 10 /వైరా (అక్షరంన్యూస్)**
ఖమ్మం సంజీవరెడ్డి భవన్ కాంగ్రెస్ కార్యాలయం నందు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీ చంద్ రెడ్డిని టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, కాంగ్రెస్ పార్టీ నాయకుల కట్ల సంతోష్, కట్ల నాగరాజు, రేచర్ల నాగేశ్వరరావు, బండ్ల కృష్ణ తదితరులు కలిసి కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో సమయంలో పార్టీని అంటిపెట్టుకొని ఉన్నవారికి పార్టీ మరియు ప్రభుత్వ పదల్లో అవకాశం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇటీవల పిసిసి ప్రధాన కార్యదర్శిగా క ట్ల రంగారావుకి చల్లా వంశీచంద్రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా జర్నలిస్ట్ ప్రతినిధులకు గణసన్మానం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 10 అక్షరం న్యూస్**
రామగిరి మండలంలోని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజెయు) అనుబంధ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(టియుడబ్యూజె) యూనియన్ పెద్దపల్లి జిల్లా ఎన్నికైన జిల్లా జర్నలిస్ట్ ప్రతినిధులకు గురువారం రామగిరి మండల జర్నలిస్టులు గణ సన్మానం చేశారు. లిజిల్లా యూనియన్ ఉపాధ్యక్షుని గా పొన్నం శ్రీనివాస్ గౌడ, జిల్లా సహాయ కార్యదర్శి గా జ్యోతుల జెఆర్ ప్రవీణ్, జిల్లా కార్యవర్గసభ్యులుగా చింతం కిరణ్, మల్యాల రమేష్‌లి లు ఇటీవల పెద్దపల్లి లో జరిగిన యూనియన్ ఎన్నికలలో ఏకగ్రీవముగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు పివీరావు, నల్లూరి లింగయ్య, చిందం రమేష్, కాపర్తి వెంకటేష్, చిలుక సురేష్, పోలు మధుకర్, సూత్రం శ్రీధర్, జికె రాజు, సిద్ధం ప్రదీప్, దాసరి భరత్, కాపర్తి అభిలాష్, గాజు రఘుపతి, ఇండ్ల అవినాష్, మల్యాల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులసామర్థ్యాలను పెంపొందించేలా మాడల్ రీడింగ్ చేయాలి. ఎంఈఓ



**ఓదెల/ పెద్దపల్లి జులై 10(అక్షరం న్యూస్.)**
విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేల మాడల్ రీడింగ్ నిర్వహించాలని ఎంఈఓ వై రమేష్ అన్నారు ఈ సందర్భంగాఓడెల జిల్లా పరిషత్ పాఠశాలలో పాఠశాల కాంప్లెక్సు సమావేశము నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంఈఓ వై రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పిల్లల్లో తెలుగు, ఇంగ్లీష్ సబ్జెక్టల్లో ఆధారంగా చదవడము, చదివింది అర్థం చేసుకోవడం ఈఎల్ యు మాడల్ అడింగ్ వ్యూహమును అమలు చేయాలని ఈ విద్యా సంవత్సరములో మొత్తం. 5 కాంప్లెక్సు సమావేశములు జరుగుతాయని లీటిలో విద్యార్థుల్లో చదవడం, రాయడం, చదుర్విద (ప్ర) మర్గాలు విద్యార్థ అభివృద్ధి జరిగేలా వ్యూహాలను చేయాలని మండల విద్యాదికారి వై రమేష్ ఆదేశించారుఈ కార్యక్రమంలో పొత్కపల్లి హైస్కూల్ కాంప్లెక్సు చైర్మన్ సాంబయ్య , ఓదెల హైస్కూల్ కాంప్లెక్సు చైర్మన్ లక్ష్మినారాయణ ఎం ఆర్ పి లు మంద గట్టయ్య సూరేష్, రౌతు గవీశ్వర్ ప్రభాకర రెడ్డి అశోక్ తో డి ఏ పి తోపాటు మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు చల్లా వంశీ చందర్ రెడ్డిని కలిసిన...

### కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ విజయ బాయి...

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 10 /వైరా (అక్షరంన్యూస్)**
ఖమ్మం సంజీవరెడ్డి భవన్ కాంగ్రెస్ కార్యాలయం నందు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు ఏఐసిసి కార్యదర్శి ల్లా వంశీ చంద్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోతు విజయ బాయి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



# 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి..

### ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడిల కుమార్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులుసుర్వి యాదయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 10 (అక్షరంన్యూస్)**
బిసి లకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడిల కుమార్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బిసిపిఎఫ్, బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మపలికి బీసీ ల ఓట్ల ద్వారా గద్దెనెక్కి కాలయాపన చేస్తూ పార్టీ పరంగా ఏస్తమని చెప్పడం బీసీ లను మోసం చేయడమే అన్నారు. నేడు 10వ తేదీన హైదరాబాద్ లో జరిగే క్యాబినేట్ సమావేశంలో 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ సామాజిక వర్గానికి మొత్తం జనాభా సర్వే నిర్వహించాలని, 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు అవకాశం ఇవ్వాలన్నారు. ఇచ్చిన మాట తప్పి.. ఎన్నికలను జీ.ఓ ల ద్వారా నిర్వహించాలని చూస్తే బిసి వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ లలో కూడా 42శాతం బీసీలకు ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీలకు అతీతంగా రాష్టంలోని బిసి సామాజిక ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసి ఈనెల 15 న ఇందిరా పార్క్ దగ్గర 10 వేల బీసీ బిడ్డలతో బిసి ల మహా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహా ధర్నా కు బిసి ల నుండి అన్ని సంఘాలు, ప్రజలు, వార్డ్ మెంబర్ నుండి ఎమ్మెల్యే, ఎంపీ ల వరకు రాజకయపార్టీల కతీతంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా తో పాటు, రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుండి పెద్దయెత్తున పాల్గొని మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే మరో సకల జనుల సమ్మె తరహాలో మరో ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం హైదరాబాద్ లో ఈ నెల 15న ఇందిరా పార్కు వద్ద జరిగే బీసీల మహా ధర్నా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గడీల కుమార్ గౌడ్, ప్రణీల్ చందర్, సుర్వి యాదయ్య గౌడ్, దేవి రవీందర్, సుప్ప ప్రకాష్, వల్లూరి వీరేష్, నవీన్, సాగర్, రాజేష్, మేకల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో గురువులకు ఘన సత్కారం

### గురువు తత్వం మన సంస్కృతిలో పునితమైనది.. బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 10 (అక్షరంన్యూస్)**
శ్రీ గురు పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం ఖమ్మం జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు వేడుకలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఖమ్మం బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.వేదికపై ప్రముఖ గురువులు, ఉపాధ్యాయులు, వేద పండితులు, సాంప్ర దాయ కళల మాస్టర్లకు ఘన సన్మానం నిర్వహిం చారు. ముఖ్యంగా తేజశ్రీ, కొదండ రామాచార్యులు, తాండ్ర రాంప్రసాద్ గురుస్వామి, ఆరుట్ల శ్రీనివాసాచార్యులు, గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి లను ప్రత్యేకంగా గౌరవించారు. వారందరికీ శాలువాలు కప్పి, మొమెంటోలు అందించి సేవలను ప్రశంసించారు.ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వ రరావు మాట్లాడుతూ గురువు తత్వం మన సంస్కృతిలో పునితమైనది. గురువు బోధనలే విద్యార్థుల భవితకు బలం. గురువును 'పరబ్రహ్మ'గా భావించే దేశం మనది. ప్రతి విద్యార్థి తమ గురువును గౌరవిస్తూ, వారి ఆశయాన్ని నమ్మి ఎదగాలి. ప్రభుత్వాలు, ప్రైవేట్ విద్యాసంస్థలు గురువులకు కనీస గౌరవాన్ని కల్పిస్తూ, వేతనాలు సమయానికి చెల్లించాలి," అని పిలుపునిచ్చారు.ఇలాంటి వేడుకల ద్వారా గురుత్వాన్ని గుర్తించి, విద్య, సంస్కృతి పరిరక్షణకు బీజం వేయడం ప్రస్తుత సమాజానికి అవసరం అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ఇచ్చిందని వారు అభిప్రాయపడ్డారు. ఈ వేడుకల్లో ఖమ్మం జిల్లా గురు పౌర్ణమి కన్వీనర్ మేకల నాగేందర్, గెంటేల విద్యాసాగర్ బీజేపీ ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, సుదర్శన్ మిశ్రా ,మందడపు సుబ్బారావు, తడుపునూరి రవీందర్ , మందా సరస్వతి, అత్తి విజయ రెడ్డి , నెల్లూరు బెనర్జీ, పొట్టి మూర్తి జనార్దన్, రజినీ రెడ్డి, శ్రీరామనేని మనీ, ఈశ్వరప్రగడ రాము, పాలెపు రాము తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి సమాజంలో తీర్చిదిద్దాలి

### పెద్దబొంకూర్ జిల్లా పరిషత్ పాఠశాల మిట్టపల్లి శ్రీనివాస్



**పెద్దపల్లి రూరల్ జూలై 10 అక్షరం న్యూస్**
పెద్ద బొంకూర్ గ్రామంలో మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో గురు దక్షిణామూర్తి చిత్రపటానికి పూల మాల వేసి పిల్లలకు స్వీట్ పంపిణి చేశారు అనంతరం విద్యార్థులకు విద్యా బుద్దులు నేర్పి%శీ%చి సమాజంలో ఉన్నత%శీ%గా ఎదిగేలా తీర్చిదిద్దె ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి గౌరవించడం జరిగింది ఈ సందర్భంగా మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గురువు లేని విద్య గుడ్డి విద్య అని సమాజంలో ఉన్నత విలువలతో జీవనం సాగించాడానికి విద్య ఎంతో ఉపయోగపడుతుంది అని విద్య నేర్పే గురువు ని సత్కరించి వారి ఆశీర్వాదం తీసుకోవడం జీవితంలో మంచి స్థాయికి చేరుకుంటామని అన్నారు. వేద వ్యాసుడు వేదాలను వ్రాసి జ్ఞానబోధ చేస్తే టీచర్ లు సమాజంలో ఉన్నతంగా బ్రతకడానికి విద్యా బుద్దులు నేర్పిస్తారని కొనియాడడం జరిగింది ఈకార్యక్రమం లో హెడ్ మాస్టారు సుదర్శనం, బీసీ మండల అధ్యక్షులు కలవేన రవి కలవేన రాజేందర్, సీపేల్లి శ్రీనివాస్ చారి, దామరకుంట శ్రీనివాస్, తొటపల్లి మహేష్, టీచర్స్ వెంకట్ రాములు, శంకరయ్య, మల్లికార్జున్, ఇంతియాజ్, మమత, సౌమ్య, మంగ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వఉన్నత పాఠశాలకు రూ.25 వేల విరాళం



**జనగామ జిల్లా/రఘునాద పల్లి/( అక్షరం న్యూస్ ) జూలై 10:**
మండలంలోని అశ్వరావుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు క్రీడల్లో రాణించడానికి అదే గ్రామానికి చెందిన న్యాయవాది పొట్లపల్లి వరప్రసాద్ రావు రూ.25 వేలను విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శోభనబాబు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల క్రీడాభివృద్ధి కోసం ఇచ్చిన విరాళం ఎంతో విలువైనదని, ఈ డబ్బులను విద్యార్థులకు క్రీడా యూనిఫార%శీ%దుస్తులను కొనుగోలు చేయడానికి ఉపయోగిసా మని తెలిపారు.

## గురుపౌర్ణమి సందర్భంగా పంచామృత అభిషేకాలు

**జనగామజిల్లా /రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )జూలై 10:**
అషాడమాస గురుపౌర్ణమి సందర్భంగా మండలంలోని కంచనపల్లి శ్రీపుట్టలమ్మ దేవి ఆలయంలో అమ్మవారికి గురువారం పంచామృత అభిషేకాలు నిర్వహించి, కూరగాయాలతో 'శాకాంబరి' గా అలంకరించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో పురోహితులు బత్తోజు రాకేష్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.



# టీవీ రంగంలో రూ.4,286 కోట్ల ఒప్పందం.. రిలయన్స్ చేతికి పారామౌంట్ వాటా




దిల్లీ: భారత టీవీ వ్యాపారంలో తమకున్న వాటాలను రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు విక్రయించనున్నట్లు అమెరికాకు చెందిన పారామౌంట్ గ్లోబల్ గురువారం ప్రకటించింది.ఈ మేరకు ఇరు సంస్థల మధ్య 'నిశ్చయాత్మక ఒప్పందం' కుదిరినట్లు వెల్లడించింది. దీనికి నియంత్రణా సంస్థల అనుమతులు లభించాల్సి ఉన్నట్లు తెలిపింది. అలాగే కొన్ని షరతులు కూడా విధించుకున్నట్లు.. వాటికి ఇరు సంస్థలు కట్టుబడితేనే ప్రక్రియ పూర్తవుతుందని స్పష్టం చేసింది.వయాకామ్ 18 మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌లో పారామౌంట్ గ్లోబల్‌కున్న 13.1 శాతం వాటాలను రూ.4,286 కోట్లతో కొనుగోలు చేసేందుకు ఒప్పందం ఖరారు చేసుకున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. మరోవైపు రిలయన్స్, వయాకామ్ 18, స్టార్ డిస్నీ మధ్య ఏర్పాటు చేయదలచిన జాయింట్ వెంచర్ పూర్తయిన తర్వాతే తాజా కొనుగోలు ఒప్పందం అమల్లోకి వస్తుందని యూఎస్ ఎక్స్ఛేంజీలకు పారామౌంట్ తెలియజేసింది. కొనుగోలు ప్రక్రియ ముగిసిన తర్వాత కూడా పారామౌంట్ తమ కంటెంట్‌ను వయాకామ్18కు అందిస్తుందని వెల్లడించింది. ఈ కొనుగోలు ప్రక్రియ పూర్తయితే వయాకామ్‌లో రిలయన్స్ వాటా 70.49 శాతానికి పెరుగుతుంది. రిలయన్స్ షేరు గురువారం 0.50 శాతానికి పైగా పెరిగి రూ.2,881 వద్ద ట్రేడవుతోంది.ఇప్పటికే భారత్‌లో తమ మీడియా వ్యాపార కార్యకలాపాలను విలీనం చేయనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్, అమెరికాకు చెందిన వాల్ట్ డిస్నీ కంపెనీలు ప్రకటించిన విషయం తెలిసిందే. పలు భాషల్లో 120 టీవీ ఛానళ్లు (కలర్స్, స్టార్ ప్లస్, స్టార్ గోల్డ్ లాంటి వినోద ఛానళ్లుబీ స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్ 18 లాంటి క్రీడా ఛానళ్లు), రెండు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు (జియో సినిమా, హాట్‌స్టార్), దేశవ్యాప్తంగా 75 కోట్ల మంది వీక్షకుల సంఖ్యతో భారత మీడియా, వినోద రంగంలో అతిపెద్ద సంస్థగా ఇది నిలుస్తుంది. 'ఒప్పందంలో భాగంగా స్టార్ ఇండియాలో వయాకామ్ 18 మీడియా వ్యాపారం విలీనం అవుతుంద'ని ఇరుసంస్థలు తెలిపాయి. విలీనానంతరం సంస్థ విలువ రూ.70,352 కోట్లుగా (8.5 బిలియన్ డాలర్లు) ఉండొచ్చని అంచనా వేసింది. అలాగే సోనీ, నెట్‌ఫ్లిక్స్ లాంటి సంస్థలతో పోటీపడేందుకు విలీనానంతర సంస్థలో రూ.11,500 కోట్లు పెట్టుబడిగా పెట్టేందుకు రిలయన్స్ అంగీకరించింది.

## 7 నిమిషాల మీటింగ్ పెట్టి.. లేఆఫ్‌లు ప్రకటించిన ఐబీఎం




టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోతలు కొనసాగుతూనే ఉన్నాయి. గతేడాది ఆర్థిక మాంద్యం భయాలతో వేలాది మందిని తొలగించిన సంస్థలు.. ఇప్పుడు కృత్రిమ మేధని అందిపుచ్చుకునేందుకు మళ్లీ లేఆఫ్ లు మొదలుపెట్టాయి.తాజాగా టెక్ దిగ్గజం ఐబీఎం తమ సంస్థలో కొంతమందికి ఉద్వాసన పలికింది. మార్కెటింగ్, కమ్యూనికేషన్స్ డివిజన్లలో లేఆఫ్‌లు ప్రకటించింది.అయితే, కేవలం ఏడు నిమిషాల సమావేశంలో ఈ తొలగింపులపై ప్రకటన రావడంతో ఉద్యోగులు షాక్‌కు గురయ్యారు. ఐబీఎం చీఫ్ కమ్యూనికేషన్ ఆఫీసర్ జొనాథన్ అదాషేక్ ఇటీవల సమావేశం నిర్వహించి.. మార్కెటింగ్, కమ్యూనికేషన్ విభాగాల్లో లేఆఫ్‌లు చేస్తున్నమని ప్రకటించినట్లు కంపెనీకి చెందిన విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఎంతమందిని తొలగించారన్నదానిపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. దీనిపై ఐబీఎం ఇంకా అధికారిక ప్రకటన ఇవ్వలేదు.కాగా.. రానున్న ఏళ్లలో చాలా ఉద్యోగాల స్థానంలో కృతిమ మేధను భర్తీ చేయాలని నిర్ణయించుకున్నట్లు గతేడాది కంపెనీ సీఈఓ అరవింద్ కృష్ణ వెల్లడించిన విషయం తెలిసిందే. ఇందుకోసం కొత్త నియామకాలను నిలిపివేయనున్నట్లు తెలిపారు. "రానున్న ఐదేళ్లలో కంపెనీలో దాదాపు 30శాతం ఉద్యోగుల స్థానంలో ఏఐని తీసుకురానున్నాం. ఇందుకోసం మానవ వనరుల వంటి విభాగాల్లో నియామకాలను తగ్గించడం లేదా నిలిపివేయడం చేస్తాం" అని ఆయన ప్రకటించారు. ఐటీఎం ఇప్పటికే గతేడాది పలు విభాగాల్లో వేలాది మందిని తొలగించింది.ఐబీఎం సహా పలు ప్రముఖ కంపెనీల్లో ఈ ఏడాది కూడా లేఆఫ్‌లు కొనసాగుతున్నాయి. 2024లో ఇప్పటివరకు 200లకు పైగా సంస్థలు దాదాపు 50వేల ఉద్యోగాల కోతలు ప్రకటించినట్లు వెబ్‌సైట్ ద్వారా తెలుస్తోంది.

# బిజినెస్

## ఈ పోస్టాఫీసు పథకంతో నెలకు 9 వేలు ఆదాయం



కష్టపడి సంపాదించిన సొమ్ముపై ఎంతో కొంత రాబడి అందరూ కోరుకుంటారు. కొందరేమో రిస్క్ చేసి అధిక ఆదాయం వచ్చే పెట్టుబడుల్ని ఆశ్రయిస్తారు.మరికొందరు మాత్రం ఎలాంటి రిస్క్ లేకుండా స్థిరమైన ఆదాయం ఆశిస్తారు. అలాంటి వారికోసం పోస్టాఫీసు మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ మంచి ఎంపిక. పెట్టుబడికి భద్రత.. స్థిరమైన నెలవారీ ఆదాయం పొందాలనుకొనేవారు ఈ స్కీమ్‌ను పరిశీలించొచ్చు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు ఉద్యోగ విరమణ తర్వాత నెలవారీ ఖర్చుల కోసం కచ్చితమైన ఆదాయం పొందాలనుకొంటే ఈ పథకం ఉపయోగకరంగా ఉంటుంది.పోస్టాఫీసు అందించే చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో పోస్టాఫీసు మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ ఒకటి. ఇందులో ఒకేసారి పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టి 5 ఏళ్ల పాటు నెలవారీ ఆదాయం పొందొచ్చు. పెట్టుబడిదారులు డిపాజిట్ చేసిన సొమ్ముకు మార్కెట్‌తో సంబంధం ఉండదు. అంటే మీ డిపాజిట్ సేఫ్ అన్నమాట. స్థిరమైన ఆదాయం అందించే పథకంగా మంచి ప్రజాదరణ పొందింది. ఈ పథకంలో డిపాజిట్ చేయాలనుకుంటే ఈ స్కీమ్ అర్హతలు, వడ్డీ, మెచ్యూరిటీ.. తదితర వివరాలు ఇప్పుడు చూద్దాం..పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్‌లో ఖాతాను ఎవరైనా సరే వ్యక్తిగతంగా, జాయింటుగా (గరిష్ఠగా ముగ్గురు వ్యక్తులు) తెరవొచ్చు. 10 ఏళ్లు నిండిన పిల్లల పేరుపై గార్డియన్ (మైనర్ ఖాతా) ఖాతా తెరవొచ్చు.ఈ పథకంలో కనీసం రూ.1,000 పెట్టుబడిగా పెట్టొచ్చు. సింగిల్ ఖాతాలో గరిష్ఠంగా రూ.9 లక్షలు, ఉమ్మడి ఖాతాలో అయితే గరిష్ఠంగా రూ.15 లక్షలు పెట్టుబడి పెట్టొచ్చు.ప్రస్తుతం ఈ పథకంపై 7.4 శాతం వడ్డీ ఇస్తున్నారు. మెచ్యూరిటీ పూర్తయ్యేవరకు ప్రతి నెలా వడ్డీ చెల్లిస్తారు. ఈ పథకం కింద లభించే వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుందనే విషయం గుర్తుంచుకోవాలి.ఎంఐఎస్ ఖాతా తెరిచిన తర్వాత ఐదేళ్లకు మెచ్యూరిటీ పూర్తవుతుంది. ముందస్తు ఉపసంహరణ చేస్తే నిబంధల ప్రకారం వడ్డీపై కొంత శాతాన్ని మినహాయించి మిగిలిన మొత్తాన్ని తిరిగి ఇస్తారు.ఉదాహరణకు.. మీకు నెలవారీ రూ.5,550 ఆదాయం రావాలనుకుంటే రూ.9 లక్షలు ఎంఐఎస్ స్కీమ్‌లో డిపాజిట్ చేయాలి. ఇక జాయింట్ ఖాతా తెరిచి రూ.15 లక్షలు డిపాజిట్ చేసిన వారికి రూ.9,250 నెలవారీ డబ్బు వస్తుంది. మీ నెలవారీ ఖర్చు, కావాలనుకొనే ఆదాయం ఆధారంగా మదుపు చేయొచ్చు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## పుల్లల నడుమ పూల గుత్తులు..



పాలపొడి డబ్బా, ఖాళీ గాజు సీసాలు వంటివి ఇంట్లో వృథాగా ఉంటే వాటిని అందమైన గృహోపలంకరణలుగా మార్చుకోవచ్చు. కళాత్మకంగా తీర్చిదిద్ది భోజనబల్లకు కొత్తందనాన్ని తీసుకురావొచ్చు.ఎండిన పుల్లలు లేదా వెదురు బద్దలు సేకరించాలి. జిగురు, పురికొస, రంగురంగుల రిబ్బన్లు సిద్ధం చేసుకోవాలి. ఖాళీ సీసాకు బయటివైపు జిగురురాసి, వరుసగా పుల్లలను అంటించి ఆరనివ్వాలి. ఇప్పుడీ సీసాలో మనీప్లాంట్ లేదా ఏదైనా ఇండోర్ మొక్కనుంచి సరిపడా నీరు నింపితే చాలు. గది కిటికీలో ఉంచితే పుల్లలమధ్య మొక్క పెరుగుతున్నట్లు అనిపిస్తుంది. లేదనుకోండి.. రంగురంగుల కాగితాలు, వస్త్రాలతో పూల గుత్తులను సిద్ధం చేసి సర్దితే చూడటానికి ఫ్లవర్‌వాజ్‌లా మారిపోతుంది. దీన్ని టీపాయి లేదా భోజనబల్ల మధ్యలో ఉంచితే కొత్తగా కనిపిస్తుంది.

## పురుషులు ఈ 5 చిట్కాలు...

### -పాటిస్తే జుట్టు రాలడం మరియు చుండ్రు సమస్య దరిచేరదు..



చల్లని వాతావరణం మీ జుట్టు యొక్క సహజ షైన్‌ను పాడు చేస్తుంది. మీరు జుట్టు దురద, జుట్టు రాలడం లేదా చుండ్రును అనుభవించవచ్చు. అవును, శీతాకాలంలో ప్రజలు తరచుగా ఎదుర్కొనే కొన్ని జుట్టు సమస్యలు ఉన్నాయి. వాటిని నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు. ముఖ్యంగా పురుషులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లని వాతావరణం మీ జుట్టు యొక్క సహజ ప్రకాశాన్ని నాశనం చేస్తుంది. మీరు చలికాలంలో తల దురద, జుట్టు రాలడం లేదా చుండ్రును అనుభవించవచ్చు. అవును, శీతాకాలంలో ప్రజలు తరచుగా ఎదుర్కొనే కొన్ని జుట్టు సమస్యలు ఉన్నాయి.వాటిని విస్మరించడం మంచిది కాదు. ముఖ్యంగా పురుషులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. జుట్టు సంరక్షణ మహిళలకే కాదు పురుషులకు కూడా చాలా అవసరం. చాలా మంది పురుషులు సాధారణంగా తమ జుట్టు ఆరోగ్యం గురించి ఆలోచించరు. పురుషులు తరచుగా జుట్టు సంరక్షణను నిర్లక్ష్యం చేయడానికి ఒక కారణం పొట్టి జుట్టుకు మెయింటెనెన్స్ అవసరం లేదు అనే అపోహ. శీతాకాలంలో జుట్టుకు చాలా శ్రద్ధ మరియు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.

**మీ జుట్టుకు నూనె వేయండి :**

చలికాలంలో, మీ చర్మంలాగా మీ తల కూడా పొడిబారుతుంది. ఫలితంగా, జుట్టుకు పోషణ మరియు తేమను అందించడం ఆరోగ్యకరమైన జుట్టును నిర్వహించడానికి చాలా ముఖ్యం. నూనె రాయడానికి అత్యంత భావవంతమైన పద్ధతుల్లో ఒకటి. కొద్దిగా కొబ్బరి, ఆలివ్ లేదా బాదం నూనెను మీ తలకు మసాజ్ చేసి, ఒక గంట లేదా రెండు గంటల పాటు అలాగే ఉంచి, ఆపై కడిగే యండి.

**జుట్టును కండిషనింగ్ చేయడం చాలా అవసరం:**

మీ జుట్టును కండిషన్ చేయడం అనేది డ్యామేజ్ కాకుండా రక్షించడానికి దానిపై రక్షిత పొరను ఉంచడం లాంటిది. ఇది మీ జుట్టును తేమగా ఉంచుతుంది. కాబట్టి, మీరు స్నానం చేసిన తర్వాత ఎల్లప్పుడూ కండీషనర్ ఉపయోగించండి.

**అవసరమైన పోషకాలతో కూడిన ఆహారాన్ని తినండి**

శీతాకాలపు నెలలలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని నిర్వహించండి. మీ ఆహారం మీ జుట్టు ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. నీరు త్రాగండి మరియు ఆరోగ్యకరమైన ఆహారం తినండి. జంక్ ఫుడ్, వేయించిన ఆహారాలు మరియు చక్కెర అధికంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండండి. ఇది మీ జుట్టు ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా మీ మొత్తం ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది.

టోపీలు మరియు టోపీలు కేవలం ఫ్యాషన్ మాత్రమే కాదు, శీతాకాలపు వాతావరణం నుండి మీ చర్మాన్ని కాపాడతాయి. ఇది చల్లని శీతాకాలపు గాలి, మీ ఆఫీసు లేదా ఇంటిలోని మరియు సూర్యుని హానికరమైన కిరణాల నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. కాబట్టి, మీరు బయలుదేరే ముందు, మీ తలకు తప్పనిసరిగా స్కార్ఫ్ లేదా టోపీని ధరించండి.

**రోజూ హెయిర్ జెల్‌లను ఉపయోగించవద్దు.**

మీ జుట్టును స్టైల్ చేయడానికి మీరు ప్రతిరోజూ ఉపయోగించే హెయిర్ జెల్స్ జుట్టుకు హాని కలిగిస్తాయి. హెయిర్ జెల్స్ మీ జుట్టును మరియు వివిధ జుట్టు సమస్యలను కలిగిస్తాయి.

## సాంబ్రాణి ధూపం వేద్దామా..!



'సాంబ్రాణి వాసన బానే ఉంటుంది కానీ.. ఆ పొగను ఎక్కువసేపు భరించలేం..!', 'వ్యక్తిగత అవసరాలకు తగినట్లుగా కొత్తకొత్త వస్తువులు వచ్చేస్తున్నట్లు సాంబ్రాణి కూడా తక్కువ పొగతోనూ మంచిమంచి వాసనల్లోనూ దొరికితే ఎంత బాగుంటుందో..!', 'అసలు ధూపం వేయకుండా ఇల్లు సాంబ్రాణి వాసనతో నిండిపోతే..!'...ఇలా కోరుకునేవారికోసం ఇప్పుడు అది కూడా రకరకాలుగా దొరికేస్తోంది తెలుసా...పసిపిల్లలకు తలస్నానం చేయించాక... వాళ్లకు సాంబ్రాణి పొగను వేస్తుంటారు ఇంట్లోని పెద్దవాళ్లు. ఎందుకూ అంటే... తల వెంటనే ఆరిపోతుందనీ, త్వరగా జలుబు చేయదనీ, ఆ వాసన జుట్టుకు పట్టుకోవడంతోపాటూ వాళ్లు మరో రెండుగంటలు ఎక్కువగా నిద్రపోతారనీ చెబుతుంటారు. అందుకే అమ్మమ్మలూ, నానమ్మల కాలం నుంచీ పిల్లలకు సాంబ్రాణి పొగ వేయడాన్ని ఓ సంప్రదాయంగా పాటిస్తున్నారు. అలాగే పూజగదిలో కాస్త సాంబ్రాణిని వెలిగిస్తే, లేదా అప్పుడప్పుడూ దాంతో ఇల్లంతా ధూపం వస్తే పాజిటివ్ ఎనర్జీ సొంతమై... మానసిక సాంత్వన కలుగుతుందనే నమ్మకమూ ఉంది. వీటన్నింటి కారణంగానే నేటికీ సాంబ్రాణి వాడకం తగ్గకుండా కొనసాగుతోంది. అలాంటి సాంబ్రాణి ఇప్పుడు నేటి అవసరాలకు తగినట్లుగా కొత్తకొత్త రూపాల్లోకి మారిపోయి... కోరుకున్న సువాసనలతో, ఆయుర్వేద సుగుణాలతో, నూనె రూపంలో, ఆగరుబత్తీల తరహాలో, తక్కువ పొగ వచ్చేలా... రకరకాలుగా అందుబాటులో ఉంది.కోరుకున్న సువాసనలో...సాధారణంగా అగరుబత్తీలతో పోలిస్తే సాంబ్రాణి వాసన ఎప్పుడూ ఒకేలా ఉంటుంది. కానీ తయారీదారులు ఇందులోనూ కొత్త పరిమళాల్ని చేర్చడంతో సాంబ్రాణి కూడా తులసి, పసుపు, జువ్వాది, కర్పూరం, విభూది, గంధం... తదితర వాసనల్లోనూ దొరుకుతోంది. అంతేకాదు- వట్టివేరు, జటమానసీ, కమలాఫలం/నిమ్మతొక్కలు తదితరాలు కలిపిన ఆయుర్వేద సుగుణాలతోనూ అందుబాటులో ఉంది. అలాగే, దీన్నుంచి వచ్చే సువాసన ఎంత బాగున్నా సరే.. కొందరికి పొగ పడకపోవచ్చు. ఇలాంటివారికి పొగ తక్కువగా వచ్చేలా లో స్మోక్ అగరుబత్తీలనూ తీసుకొచ్చారు. ధూప్‌స్టిక్స్ కూడా కేవలం సాంబ్రాణి సువాసనకే పరిమితం కాకుండా లావెండర్, జాస్మిన్, రోజ్ వంటి పూల సువాసనలతో పరిమళిస్తున్నాయి.

## ఆశ కార్యకర్త మోదుగు సులోచన మృతదేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించిన...

- ఖమ్మం జిల్లా పబ్లిక్ హెల్త్ నర్సింగ్
- ఆఫీసర్ శ్రీమతి శేషు పద్మ
- ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రత్న మనోహర్







ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 10 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని బస్వాపురంగ్రామంలో ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న శ్రీమతి మోదుగు. సులోచన అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం బస్సాపురం గ్రామంలోసులోచన పార్థివ దేహాన్ని ఖమ్మం జిల్లా పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ శ్రీమతి శేషు పద్మ తల్లాడ మండల వైద్యాధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్ వారు సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.నివాళులర్పించిన వారిలోహెల్త్ సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య ,భద్రమ్మ ఆశా ఫెసిలిటేటర్ రఘురాం ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు హాజరై సులోచన కి శ్రద్ధాంజలి ఘటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి తల్లాడ ఆరోగ్య సిబ్బంది 21000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

## గురు పౌర్ణమి రోజున శిరిడి సాయిబాబా మందిర లో ప్రత్యేక పూజలు అభిషేకాలు..







ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 10 /వైరా (అక్షరంన్యూస్)

వైరా నియోజకవర్గ కేంద్రంలో గురుపౌర్ణమి సందర్భంగా సుందరయ్య నగర్ లోని శిరిడిసాయి మందిరం గండగల పాడు అయ్యప్ప స్వామి ఆలయంలోని ప్రముఖ శిరిడి సాయిబాబా దేవాలయాల్లో భక్తులు వేలాదిగా పాల్గొని ప్రత్యేక పూజలు అభిషేక పూజలు నిర్వహించారు. మందిర కమిటీ నిర్వాహకులు మహా అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.గురుపౌర్ణమి వేడుకను పురస్కరించుకొని వేలాది మంది భక్తులు బాబా మందిరాలను దర్శించుకోవడంతో దేవాలయాలు కిక్కిరిసిపోయాయి.. ఈ సందర్భంగా మందిర కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ గురు పౌర్ణమి సందర్భంగా శిరిడి సాయిబాబా కు అభిషేక పూజలు నిర్వహించటం భక్తులకు మంచి శుభప్రదం అని అన్నారు. భక్తులకు బాబా వారి ఆశీస్సులు అందాలని కోరారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి మందిర కమిటీ అధ్యక్షులు పొడపాటి నాగేశ్వరరావు కోశాధికారి లగడపాటి బోస్ కమిటీ సభ్యులు నల్లమోతు వెంకటేశ్వరరావు మాదినేణి ప్రసాద్ తల్లపురెడ్డి గోపాల్ రెడ్డి మహిళా భక్తులు మాదినేని సునీత భజన భక్త బృందం మందిర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆగస్టు మొదటి వారం నాటికి కోడిగుడ్ల

# సరఫరా టెండర్ ఫైనల్ చేయాలి.....





- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- నిబంధనల ప్రకారం కోడిగుడ్ల టెండర్ నోటిఫికేషన్ జారీ చేయాలి...
- విద్యా సంస్థలకు కోడిగుడ్ల సరఫరా టెండర్ ప్రక్రియ, శిథిలావస్థలో ఉన్న భవనాల మార్పు, కామన్ డైట్ మెనూ అమలు, తదితర అంశాలపై సమీక్షించిన అదనపు కలెక్టర్

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 10 (అక్షరంన్యూస్)

జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు (రెసిడెన్షియల్ పాఠశాలలు), అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన కోడిగుడ్ల సరఫరా టెండర్ ను ఆగస్టు మొదటి వారం నాటికి ఫైనల్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి గురువారం జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు (రెసిడెన్షియల్ పాఠశాలలు), అంగన్వాడీ కేంద్రాల్లో కోడిగుడ్ల సరఫరా టెండర్ ప్రక్రియ, శిథిలావస్థలో ఉన్న భవనాల మార్పు, కామన్ డైట్ మెనూ అమలు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మినహాయించి మిగిలిన సంక్షేమ హాస్టల్, కేజీబీవీ, అంగన్వాడీ కేంద్రాలు, ఇతర విద్యా సంస్థలకు జిల్లా స్థాయిలోనే అవసరమైన కోడిగుడ్లు కొనుగోలు చేసేందుకు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కొనుగోలు కమిటీకి అధికారాలు అప్పజెప్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు.జిల్లా కొనుగోలు కమిటీలో విద్యాశాఖ అధికారి, ఎస్సీ అభివృద్ధి అధికారి, బీసీ సంక్షేమ అధికారి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, గిరిజన సంక్షేమ అధికారి, రెసిడెన్షియల్ విద్యా సంస్థల జిల్లా కో-ఆర్డినేటర్లు, పశు సంవర్ధక శాఖ అధికారి, ఆగ్ మార్క్ అధికారులు సభ్యులుగా ఉంటారని అన్నారు.ఆగస్టు మొదటి వారం వరకు జిల్లాలో మధ్యాహ్నం భోజనం మినహాయించి మిగిలిన రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాలకు అవసరమైన గుడ్లను స్థానికంగా సరఫరా చేసేందుకు టెండర్లను ఫైనల్ చేయాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. అంగన్వాడి కేంద్రాలు, కేజీబీవీలు, ఇతర విద్యా సంస్థలకు సరఫరా చేసే విధంగా టెండర్ ప్రక్రియ నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. నూతన టెండర్లు ఫైనల్ అయ్యే వరకు ప్రస్తుత సరఫరా ప్రక్రియ బ్రేక్ కాకుండా చూసుకోవాలని అన్నారు. జిల్లాలో శిథిలావస్థ భవనాలలో ఉన్న హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలను త్వరగా షిఫ్ట్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. హాస్టల్స్ లో కామన్ డైట్ మెనూ అమలు జరిగేలా చూడాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ ను సంబంధిత అధికారులు తనిఖీ చేయాలని అన్నారు. ప్రతి బుధవారం జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేస్తూ నివేదిక అందించాలని అన్నారు. జిల్లాలోని పాఠశాలల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన క్యాంపులు చేపట్టాలని అన్నారు. పిల్లలకు సేవింగ్స్ ఖాతా, డబ్బులు ఎలా జమ చేసుకోవాలి, ఆర్థిక అంశాల గురించి వివరించాలని అన్నారు. జిల్లాలో 6వ తరగతి విద్యార్థులందరికీ బ్యాంకు ఖాతాలు ప్రారంభించి, దానిని ఎలా వినియోగించాలో అవగాహన కల్పించాలని అన్నారు. షెడ్యూల్ తయారు చేసుకుని ఏ పాఠశాలలో ఎప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారో రిపోర్ట్ అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ అభివృద్ధి అధికారి కస్తాల సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ఎన్. విజయలక్ష్మీ, మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురందర్, సి.ఎం.ఓ. రాజశేఖర్, ఇంచార్జీ బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) స్థానం లో పత్తి కొనుగోలు కు పీడీపీ ఎస్ విధానం అమలు విరమించుకోవాలి..

- తెలంగాణ రైతు సంఘం



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 10 /వైరా (అక్షరంన్యూస్)

కారేపల్లి:- కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పత్తి మద్దతు ధర కు తెలంగాణ రాష్ట్రం లో పత్తిని కొనుగోలు చేస్తున్న కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ని ఆ బాధ్యతల నుంచి తప్పించే ప్రయత్నానికి కేంద్ర ప్రభుత్వం స్వస్తి పలకాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం కారేపల్లి మండలం లో పాట్టిమీద గుంపు, బాజ్జుమల్లాయిగూడెం లలో పత్తి పంట పరిశీలన చేశారు. రైతుల నుంచి కౌలు రేట్లు, వివిధ రకాల పంటల సాగు పరిస్థితి, మిర్చి సాగు విస్తీర్ణం పై రైతుల నుంచి వివరాలు స్వీకరించారు . ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా మద్దతు ధర కు పత్తి కొనుగోలు చేయకుండా ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ స్కీం ( పీడీపీఎస్) ను రాష్ట్రం లో ప్రవేశపెట్టాలని నిర్ణయించింది అని తెలంగాణ రాష్ట్రం లో అత్యధికంగా పత్తి పండించే ఆదిలాబాద్ జిల్లాలో ఈ వ్యవసాయ సీజన్ లో అమలుకు రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది అని పత్తి రైతులకు తీవ్రంగా నష్టం వాటిలే అవకాశం ఉందని రాంబాబు అన్నారు.ఎంఎస్ పి విధానం లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నేరుగా రైతుల నుంచి పంటలు కొనుగోలు చేస్తుంది, పీడీపీఎస్ విధానం వల్ల రైతు తన పత్తి పంటను బహిరంగ మార్కెట్లో విక్రయించిన తర్వాత మార్కెట్ ధర కన్నా ఎం.ఎస్.పి ఎంత తక్కువ ఉంటే ఆ మొత్తాన్ని నేరుగా డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) పద్ధతుల్లో రైతు ఖాతాల్లో జమ చేస్తారు అంటే ప్రభుత్వం రైతు దగ్గర పంటను కొనదు కానీ మార్కెట్లో రైతు నష్టపోయిన మొత్తాన్ని సర్దుబాటు చేస్తుందని నూతన పథకాన్ని ప్రవేశపెట్టారు గత వానాకాలం సీజన్లో 44 లక్షల ఎకరాల్లో 20 లక్షల మంది పైగా రైతులు పత్తి పంట సాగు చశారు ఇంత మంది రైతులకు బహిరంగ మార్కెట్లో విక్రయించిన తర్వాత వ్యత్యాసం ధర నగదు బదిలీ చేయడం సాధ్యం కాదు, మధ్యప్రదేశ్ లో 2016-17 లోనే 8 ప్రధాన పంటలకు పీడీపీ ఎస్ విధానాన్ని అమలు చేసి రైతులకు వ్యత్యాసాలు నిర్ధారించడంలో లోపాలు వ్యత్యాసపు ధర చెల్లింపులు ఆలస్యం మార్కెట్ ధరలు తేడాలు నిజమైన రైతులకు కాకుండా దళారులకు చెల్లింపులు వంటివి చోటు చేసుకోవటం తో మరుసటి సంవత్సరమై ఆ పథకాన్ని నిలిపివేశారని ఇప్పుడు తెలంగాణలో పీడీపీఎస్ ప్రయోగించడం పత్తి రైతులను నాశనం చేస్తుందని వెంటనే ఈ ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు సత్యనారాయణ, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు కుందనపల్లి నరేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు,బాదావత్ శ్రీనివాసరావు,మన్నెం బ్రహ్మయ్య, వడ్లమూడి మధు యనమద్ది రామకృష్ణ మహిళా రైతులు పాల్గొన్నారు.

## బిఎల్ ఓ శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన ఆర్డీవో

జనగామ జిల్లా/రఘునాథపల్లి/(, అక్షరం న్యూస్) జూలై 10: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బిఎల్వోలకు నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని స్టేషన్ ఘనాపూర్ ఆర్డీవో డిఎస్. వెంకన్న గురువారం సందర్శించి పర్యవేకించి, పలు సూచనలు సలహాలు అందించారు కార్యక్రమంలో తహసీల్దార్ పణి కిషోర్, మాస్టర్ ట్రైనర్స్ జైపాల్ రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇండ్లు అందించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం..

**ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాన్ని లబ్ధిదారునికి అందజేసిన యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్**



మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 10/(అక్షరం న్యూస్ ):-కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారునికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆదేశాల మేరకు మంజూరు పత్రాన్ని అందజేసిన యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యమని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు గత ప్రభుత్వ 10 ఏండ్ల పాలనలో కేసముద్రం పట్టణ పరిధిలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదన్నారు.ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,ఎమ్మెల్యే డా!! భూక్యా మురళి నాయక్,ఎంపీ పోరిక బలరాం నాయక్, సారాధ్యంలో కేసముద్రం పట్టణానికి మొదటి విడతలో 89 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షుడు బానోత్ కోదండపాణి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జల్లంపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పాల్వాయి వెంకట్ రెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 10/(అక్షరం న్యూస్ ):-

కాట్రపల్లి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ రథసారథులు గ్రామ పెద్దలు పాల్వాయి వెంకటరెడ్డి చాలా రోజుల నుండి మోకాళ్ల నొప్పులతో బాధపడుతూ ఇటీవలే హాస్పటల్లో ఆపరేషన్ చేయించుకుని డిశ్చార్జి అయి వారి స్వగృహము లో ఉన్నందున వారిని మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొని వారిని పరామర్శించిన. టిపిసిసి సభ్యులు గుగులోతు దస్రు నాయక్,గ్రామ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు జల్లె యాకాంబరం,పుట్ట ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాగంటి యాదగిరి,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కర్పూరపు వెంకటేశ్వర్లు తదితరులు పరామర్శించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పింఛన్లు డబల్ చేస్తామని చెప్పి ఓట్లు వేయించుకున్నారు..

**వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజ్, రాజేష్**



మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 10/(అక్షరం న్యూస్ )

ఈనెల 13న నాడు మహబూబాబాద్ లో రెండు వేల పెన్షన్ 4000 పెంచాలని 4000 పెన్షన్ 6000 రూపాయలు పెంచాలని ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో జరిగే సభకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా వస్తున్నారు.. కాబట్టి కేసముద్రం మండలంలో ఉన్న వృద్ధులు వితంతువులు వికలాంగులు గీత కార్మికులు చేనేత కార్మికులు పెన్షన్ దారులు మొత్తం కూడా అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క సమావేశాన్ని విజయవంతం చేయాలని మరియు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే మేము అధికారంలోకి వస్తే 2000 పెన్షన్ 4000 పెంచడం 4000 పెన్షన్ 6000 పెంచడం అని చెప్పి తమ మేనిఫెస్టోలో పెట్టుకొని ఈ ప్రజలతో ఓట్లు వేయించుకొని ఇప్పటివరకు కూడా పెన్షన్ పెంచడంలో జాప్యం చేస్తుంది కనుక ప్రజలందరూ పెన్షన్ల కోసం ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. మరియు నిత్యవసర సరుకుల ధరలు అధికంగా పెంచారు వంద రూపాయలు ఉన్న ఆయిల్ ప్యాకెట్ 150 రూపాయలు అయింది పెట్రోలు 110 రూపాయలు అయింది హాస్పటల్ ధరలు చెప్పుకునే పరిస్థితి లేవు కాబట్టి నిత్యవసర ధరలు పెంచినందుకుగాను వికలాంగులు వృద్ధులు వితంతువులు గీత కార్మికులు చేనేత కార్మికుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండల నాయకులు వల్లందా సుధాకర్, వలందా సుదర్శన్, వృద్ధులు కొమ్ము సంజీవ, కొమ్ము వీరయ్య,ఎస్ కె జానీ, వల్లందాస్ కట్టయ్య,కొమ్ము యాకయ్య,వితంతువులు కొమ్ము సుకన్య,కొమ్ము కమలమ్మ,పందుల ఎల్లమ్మ, కొమ్ము కలమ్మ,కొమ్ము మాధవి, గడ్డం భూలక్ష్మి, ఇసంపల్లి మల్లమ్మ,ఉబ్బ పెల్లి సాయమ్మ,జల్లె పద్మ,మందుల మల్లమ్మ,జల్లే మార్త,వల్లందాస్ అమృత,గుండేటి సుగుణ, కొమ్ము ముత్తమ్మ,కొమ్ము కొమరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 51 శాతం ఫిట్మెంట్తో ఉద్యోగ ఉపాధ్యాయులకు తక్షణమే పిఆర్సి అమలు చేయాలి

- **డి ఏ లు,జూలై 2023 నుండి అమలు కావలసిన పిఆర్సి ఇంకా పెండింగ్ లోనే.!**
- **ఆర్థికంగా ఎంతో నష్టపోతున్న ఉద్యోగ ఉపాధ్యాయుల**
- **ఉచితాలకు పెద్దపీట వేస్తూ, ఉద్యోగ ఉపాధ్యాయులు కొట్లాడి తెచ్చుకున్న ఆర్థిక హక్కులను కాలురాస్తున్న ప్రభుత్వాల**
- **కోరి తెచ్చుకున్న ప్రభుత్వం సత్వరమే తగిన చర్యల గైకొనాలి**
- **తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు బాలాస్టి రమేష్ డిమాండ్**



మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 10/(అక్షరం న్యూస్) :-

జూలై 2023 సంవత్సరం నుంచి అమలు చేయాల్సిన పిఆర్సిని 51 శాతం ఫిట్మెంట్తో తక్షణమే అమలు చేయాలని తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు బాలాస్టి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం నాడు టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు గుండు సురేందర్, ప్రధాన కార్యదర్శి నరసింహరాజు ల నేతృత్వంలో కేసముద్రం మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శిస్తూ రెండో రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా శాఖ అధ్యక్షులు బాలాస్టి రమేష్ మాట్లాడుతూ డిఏలు,మెడికల్ రీయంబర్స్మెంట్,జిపిఎఫ్ ఉపసంహరణ లతో పాటు 2023 జూలై నుంచి అమలు కావల్సిన పి ఆర్ సి ఇంతవరకు అమలు చేయకపోవడం బాధాకరమని తద్వారా ఉద్యోగ ఉపాధ్యాయులు ఆర్థికంగా ఎంతో నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ ఇవ్వకూడని హామీలు ఇస్తూ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ ఉచితాల హామీలను నెరవేర్చడానికి నానా తంటాలు పడుతున్నారని,కానీ ఉపాధ్యాయ,ఉద్యోగ వర్గాలకు హక్కుగా ఇవ్వాల్సిన డి ఏలు, పిఆర్సీలు మొదలగు వాటిని ఆమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఏరి కోరీ తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వీటిని అమలు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని,అంతేకాదు రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.అనంతరం మండల శాఖ అధ్యక్షులు అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ రెండో రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు కేసముద్రం స్టేషన్, కేసముద్రం విలేజ్, కస్తూరిబా గాంధీ,మోడల్ స్కూల్, కల్వల తాళ్లపూసపల్లి ఉన్నత పాఠశాలలను, అన్నారం ప్రాథమికొన్నత పాఠశాలలను సందర్శించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలశాఖ ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు,జిల్లా శాఖ ఉపాధ్యక్షులు చీకటి వెంకట్రామ్ నర్సయ్య, మండల శాఖ ఉపాధ్యక్షులు ఆంజన్న,కొమ్ము రాజేందర్, కార్యదర్శులు బి విజయ్ చందర్, జీ.మోహనకృష్ణ, బబ్బులు సురేష్, పి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మందిరంలో అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభించిన ఐదో వార్డ్ మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత





- **తహసిల్దార్ వి శ్రీనివాసరావును కమిటీ నిర్వాహకులు మాల దీక్ష స్వాములు**
- **వారిని ఘనంగా సన్మానం...**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 10/ వైరా (అక్షరంన్యూస్)

వైరా శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి పురస్కరించుకొని మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి నిర్వహించిన అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు మహిళ కౌంటర్లో అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఐదవ వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత ప్రారంభించారు. అన్న ప్రసాద కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. మహిళా భక్తులు సాయిబాబా ఉత్సవ విగ్రహానికి ఉదయం 6 గంటల నుండి పాలాభిషేకం నిర్వహించారు. మందిరంలో కమిటీ సభ్యులు నిర్వహించిన లడ్డు వేలం పాటలో మిట్టపెల్లి శ్రీమన్నారాయణ పద్మావతి దంపతులు పాల్గొని 5216 రూపాయలకు అందుకున్నారు. అనంతరం శ్రీమన్నారాయణ దంపతులను తహసిల్దార్ వి శ్రీనివాసరావును కమిటీ నిర్వాహకులు మాల దీక్ష స్వాములు వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 30వ తారీకు ఆషాడ శుద్ధ పంచమి పదో తారీకు గురువారం ఆషాడశుద్ధ పౌర్ణమి వరకు బాబా వారికి ఆవు పెరుగు ఆవు నెయ్యి తేనె పంచదార కొబ్బరి నీళ్లు పండ్ల రసాలతో పసుపు కుంకుమ సుగంధ ద్రవ్యములతో బాబా వారికి అభిషేకం నిర్వహించామని తెలిపారు. గురు పౌర్ణమి నాడు మహా అన్నప్రసాద కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి బాబా వారి కృపకు పాత్రులు అయ్యారని తెలిపారు. శుక్రవారం రోజున స్వామివారికి 108 కలశాలతో విగ్రహా నయన ము అభిషేకం ఉంటాయని తెలిపారు. అనంతరం 11 రోజులు మాలాధారణ ధరించిన భక్తులు దీక్ష విసర్జన కార్యక్రమం ఉంటుందని తెలిపారు అన్నదాన కార్యక్రమానికి విరిగా విరాళాలు సహాయ సహకారాలు అందించిన భక్తులకు ఆ స్వామివారి కృపకు పాత్రులు అయ్యారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మందిర కమిటీ కోశాధికారి లగడపాటి బోస్ మందిర కమిటీ సభ్యులు మాది నేని దుర్గాప్రసాద్ తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి మిద్దె సుబ్బారావు నల్లమోతు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల కమలమ్మకు నివాళులర్పించిన.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 10 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్: కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ పెద్దమ్మ కొప్పుల కమలమ్మ పెద్దకర్మ ను గురువారం ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం గ్రామంలో నిర్వహించగా.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరై.. ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ బాబు, మాజీ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, నాయకులు తమ్మినేని నవీన్, మద్ది వీరారెడ్డి, వీరెల్లి ప్రసాద్, కొండాపురం శ్రీను, తోట వీరభద్రం, కన్నీటి నరసింహారావు, బోడా నాయక్, పాపా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు..

**ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 10 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో గురు పౌర్ణమి సందర్భంగా స్థానిక శిరిడి సాయిబాబా దేవాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా వారికి మహిళలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పూజారి ప్రవీణ్ అభిషేకాలు, పూజలు చేశారు. మహిళలు తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రంజన్ రతన్ ఎస్పీ స్థాయికి ఎదగడం ఎల్లారెడ్డి కే గర్వకారణం

**మాజీ జెడ్పిటిసి: షేక్ గయాజుద్దీన్**



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ జూలై 10/ అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన రంజన్ రతన్ ఎస్పీ స్థాయికి ఎదగ డం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికే ఎంతో గర్వ కారణమని మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సీనియర్ నాయకుడు షేక్ గ యాజుద్దీన్ అన్నారు గురువారం ఎస్పీ తన స్వస్థలమైన ఎల్లారెడ్డి పట్టణానికి వచ్చిన సందర్భంగా ఎస్పీ దంపతులకు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఎస్పీ రంజన్ రతన్ మాట్లాడుతూ ఎల్లారె డ్డి ప్రజల అభిమానానికి ఎంతో కృతజ్ఞతు డై ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ మాజీ జెడ్పిటి సి మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో ఆశా వర్కర్ మృతి..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 10/ తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం బస్వాపురం గ్రామానికి చెందిన ఆశా వర్కర్ (ఆశా కార్యకర్త) మోదుగు సులోచన (49) గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆశా వర్కర్ సులోచన గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు ఖమ్మంలోని ఓ హాస్పిటల్ లో అడ్మిట్ చేసి చికిత్స అందిస్తున్నారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 3 సంవత్సరాల క్రితం ఆమె భర్త బలరాం కూడా అనారోగ్యంతో మృతి చెందాడు. మృతులకు కొడుకు, ఇద్దరు కూతుళ్ల ఉన్నారు. 3 సంవత్సరాల వ్యవధిలో తల్లిదండ్రులను కోల్పోవడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.

## పిడి యస్ యూ ఖమ్మం జిల్లా కోశాధికారి గా శశి కిరణ్ ఎన్నిక ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 10/ తల్లాడ (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా పిడి యస్ యూ నూతన జిల్లా కోశాధికారిగా శశికిరణ్ ఏకాగ్రీవంగా ఎన్నికైనట్లు గా పి డి యస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ ప్రకటించారు. పిడి యస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్మాణ జనరల్ బాడీ సమావేశం జరిగిన సందర్భంగా జిల్లా నలుమూలల నుండి హాజరైన విద్యార్థి ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కోశాధికారి శశి కిరణ్ లు మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ అస్త వ్యస్తవ్యస్తంగా మారిపోయిందని రాష్ట్రంలో ప్రభుత్వ బడులలో ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉండి నడుస్తున్న పాఠశాలలు కొనసాగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించలేకపోతుందని అంతేకాకుండా మరుగుదొడ్లు, మంచినీటి సమస్య ఉన్నా ఏమాత్రం పట్టింపు లేకుండా వ్యవహరిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ అడ్మిషన్లు జరుగుతుంటే ప్రైవేటు విద్యాసంస్థలు విచ్చలవిడిగా డొనేషన్ లు తీసుకుంటూ విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా గురుకులాలను ఏర్పాటు చేసి గురుకులాల లో విద్యార్థులుఎదుర్కొనే సమస్యలను గాలికి వదిలేసారని అన్నారు. రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ సమస్యను నేటిక పరిష్కరించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలు పరిష్కరించి కాంగ్రెస్ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

## పూజను వెన్నాడుతున్న డిజాస్టర్స్

**ధనుష్ మూవీలో హీరోయిన్ ఛాన్స్ మిస్**

ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దు గుమ్మ పూజా హెగ్డే. దక్షిణాదిలోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా ఈ అమ్మడు అదరగొట్టింది. ఇండస్ట్రీలో అత్యధిక రెమ్యునరేషన్ అందుకొనే హీరోయిన్లలో ఒకరిగా నిలిచిన ఈ ముద్దుగుమ్మ తన అందం, అభినయంతో ఎంతగానో మెప్పించింది. అరవింద సమేత వీర రాఘవ, మహర్షి, గద్దలకొండ గణేష్, హౌస్‌ఫుల్ 4, అల వైకుంఠపురంలో, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ సినిమాలతో వరుస సక్సెస్ సాధించిన పూజా హెగ్డే ఆ తర్వాత మాత్రం హిట్ కోసం ఎంతో ఎదురు చూసింది. రాధే శ్యామ్ , బీస్ట్, ఆచార్య, సర్కస్, కిసి కా భాయ్, కిసి కీ జాన్, దేవా, రెట్రో సినిమాలు వరుసుగా ఫ్లాప్ అయ్యాయి. ఇటీ–వల వచ్చిన రెట్రో చిత్రంలో డీ గ్లామరైజ్డ్ పాత్ర పోషించగా, దీనిపై కూడా ఎన్నో ఆశలు పెట్టు–కుంది. కాని అది కూడా అభిమానులకు నిరాశను మిగిల్చింది.తాజాగా ఆమెకు దక్కాల్సిన ఓ క్రేజీ కోలీవుడ్ ఆఫర్ మిస్ అయినట్టు– తెలుస్తుంది. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా, విగ్నేష్ రాజా దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాలో పూజా హెగ్డేను హీరోయిన్‌గా తీసుకునే యోచనలో ఉండగా, చివరికి ఆమె స్థానంలో మలయాళ బ్యూటీ– మమితా బైజును ఫైనల్ చేశారని వార్తలు వినిపిస్తున్నాయి. మమితా బైజు, 'ప్రేమలు' సినిమా ద్వారా ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది. తాజాగా దళపతి విజయ్, సూర్య వంటి టాప్ హీరోల ప్రాజెక్టుల్లో అవకాశాలు దక్కించుకుంటూ, దక్షిణాది చిత్ర పరిశ్రమలో దూసుకుపోతుంది. ఇప్పుడు ధనుష్ సినిమా అవకాశం దక్కడంతో ఆమె కెరీర్ దూసుకుపోయే ఛాన్స్‌లు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇదే సమయంలో పూజా హెగ్డే నటించిన చిత్రాలు వరుసగా ఫ్లాప్ అవ్వడంతో ఆమె మార్కెట్‌లో కొంత వెనుకబడినట్లు తెలుస్తోంది.

# షిరిడి సాయి మందిరంలో ఘనంగా భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు..





- **దేవాలయాల్లో పోటెత్తిన భక్తులు..**
- **భక్తులచే పాలాభిషేకం..**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 10/ వైరా (అక్షరంన్యూస్)

వైరా పట్టణంలోని ఐదో వార్డ్ లో సాయి నగర్ లో ఉన్న వేంచేసి ఉన్న షిరిడి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకల ను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వైరాలోని శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం గండగల పాడు క్రాస్ రోడ్ లో ఉన్న సాయిబాబా దేవాలయం( చిన్న షిరిడి) నందు భక్తులు గురు పౌర్ణమి వేడుకలకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. షిరిడి సాయిబాబా మందిరంలో ఉదయం ఆరు గంటల నుండి కాగడ హారతి విశేష పంచామృత సహిత పండ్ల రసాలు వివిధ నది జలాలతో స్వామివారికి అభిషేకాలు అలంకారాలు అర్చనలు నిర్వహించారు. సాయిబాబా మందిరంలో ఉన్న ఉత్సవ విగ్రహానికి వచ్చిన భక్తులచే పాలాభిషేకం మరియు తీర్థ ప్రసాద వితరణ బాబా వారికి లడ్డు వేలం పాట నిర్వహించారు. 12 గంటలకు మధ్యాహ్న హారతి నిర్వహించారు. మందిరంలో నూకల అన్నపూర్ణ ఆధ్వర్యంలో శ్రీ వాసవి నటరాజ భక్త బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు అర్చకులు శ్రీ రంగు పట్ల ప్రసాద్ శర్మ శ్రీ తాటి కొండల ఆదిత్య అనంతరాయ శర్మ శ్రీ ఆశిష్ పాండే వచ్చిన భక్తులకు గోత్రనామాలతో పూజలు నిర్వహించారు గురుపౌర్ణమి విశిష్టతను వివరిస్తూ వ్యాసమహర్షి జన్మదినం గుర్తుగా పౌర్ణమి అంటారని సృష్టికి ఆధారమైన వేదాలను నాలుగు భాగాలుగా సులభతరం చేసి అందించినందుకు వేద మహర్షి వేద వ్యాసు డని పిలవబడతారని తెలిపారు. వ్యాసమహర్షి శ్రీ మహాభారతం భాగవతం అష్టాదశ 18 పురాణాల్లో రచించారని ముఖ్యంగా హిందువులు అందరూ గ్రహించవలసింది వ్యాసమహర్షి సపనత చిరంజీవి ఒకరిని వీరి అవతారానికి మరణం లేదని వ్యాస పూర్ణమి పర్వదినాన జగద్గురులు చతుర్మాస వ్రతం ప్రారంభం పూజతోనే ప్రారంభిస్తారని తెలిపారు జీవించి ఉండే శ్రీ వ్యాసమహర్షిని గురు పౌర్ణమి రోజున అందరూ స్మరించాలని పూజించాలని వీరిని ఆరాధించాలని అంతేగాని మన ధర్మానికి సంబంధించిన గురువులుగా భావించకూడదని ఈ సత్యాన్ని ప్రతి ఒక్కరు పిల్లలకు తెలియచేయాలని తెలిపారు. శుక్రవారం ఆషాడ బహుళ భాగ్యం రోజున బాబా వారికి

108 కలిశాలతో అభిషేకాలు నిర్వహిస్తారని తదనంతరం మహా పూర్ణహతి కల శోద్వాసన మాల దీక్ష విసర్జన పండితుల ఆశీర్వచనం ఉంటాయని తెలిపారు. అనంతరం విచ్చేసిన భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు గురు పౌర్ణమి పురస్కరించుకొని అన్నప్రసాద కార్యక్రమానికి శ్రీ రామినేని వరాలమ్మ కుమారుడు కోడలు నాగేశ్వరరావు నర్మద మనవడు మనవరాలు కార్తీక్ ఈశ్వర్ కారుణ్య రూ25000. విరాళంగా అందజేశారు. అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో అన్న ప్రసాదం స్వీకరించారు. మందిరంలో అన్నదాన కార్యక్రమానికి మూడు కౌంటర్లు ఏర్పాటు చేశారు మహిళా కౌంటర్ ను 5వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత ప్రారంభించారు. పురుషుల కౌంటర్ లలో మందిర కోశాధికారి లగడపాటి బోస్ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్ తల్లపరెడ్డి గోపాలకృష్ణారెడ్డి మిద్దె సుబ్బారావు నల్లమోతు వెంకటేశ్వరరావు ప్రారంభించారు మందిరంలో జరిగిన లడ్డు వేలం పాటలో శ్రీకృష్ణ మెటల్ స్టోర్స్ అధినేత మిట్టపల్లి శ్రీమన్నారాయణ పద్మావతి దంపతులు పాల్గొని రూ5.216 లకు అందుకున్నారు. అన్నప్రసాద కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపామురళీకృష్ణ లయన్స్ ఐ హాస్పిటల్ నిర్వాహకులు ఉండ్రు శ్యాంబాబు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వై బుచ్చి రామారావు గజ్జల కృష్ణమూర్తి డి సత్యనారాయణ నాళ్ళ అప్పారావు చెరుకూరి శ్రీనివాసరావు చింతలపూడి వెంకటేశ్వరరావు ఏలూరి నరసింహారావు నూకల ప్రసాద్ రావు మిట్టపల్లి సత్యంబాబు నల్లమోతు లక్ష్మీనారాయణ నూకల అన్నపూర్ణ రాయలఅన్నపూర్ణ రాయలరోజ గుంటి పద్మ మిట్టపల్లి నరసింహారావు సరిపుడి రాము హరిహర అయ్యప్ప క్షేత్రంలో చైర్మన్ కొప్పురావూరి వెంకటకృష్ణ సెక్రెటరీ రంగా జనార్దన్ రావు పెనుగొండ రామారావుశిరిడి సాయిబాబా దేవాలయం గండగల పాడు అన్నప్రసాద కార్యక్రమంలో పి రవీందర్ దొంతబోయిన చింతయ్య మురిసెట్టి జనార్ధన్ బండారు పల్లి భాస్కరరావు నల్లమోతు వెంకటేశ్వరరావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా వాహన తనిఖీలు






జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాలతో డీసీపీ, ఏసీపీ గార్ల ఉత్తర్వుల ప్రకారం గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి గారి ఆధ్వర్యంలో 5 గంటల నుంచి గోదావరిఖని పట్టణంలోని రమేష్ నగర్, తిలక్ నగర్, 5 ఇంక్లైన్, గాంధీ చౌక్, మార్కండేయ కాలనీ, బస్ స్టాండ్ ప్రాంతం, ప్రధాన కూడల్లా వద్ద ఏకకాలంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు.నేరా నియంత్రణ ముందస్తు చర్యలలో భాగంగా గంజాయి, మత్తుపదార్థాల రవాణాను నిరోధించడానికి, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపేవారి గురించి, డ్రంక్ అండ్ డ్రైవ్, అనుమానాస్పద వాహనాలను తనిఖీ చేయడం ద్వారా నేరాల నియంత్రణ కోసం ఈరోజు సాయంత్రం 5 గంటల నుంచి అన్ని ప్రాంతాల్లోనూ ఏకకాలంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టడం జరిగింది.ఈ తనిఖీ లలో స్వయంగా సీఐ గారు తనిఖీ లలో పాల్గొని సిబ్బంది తో కలిసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.

అతి వేగంగా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులను, మైనర్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకోని జరిమానాలు విధించడం జరిగింది.

శబ్ద కాలుష్యాన్ని సృష్టించే, ప్రజలకు ఇబ్బంది కలిగించే ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను కలిగి ఉన్న వాహనాలను వెంటనే గుర్తించి ఆ సైలెన్సర్లను తొలగించడం జరిగింది.

హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలని సూచించారు.

డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్సు, వాహనాలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా




తనిఖీలు చేశారు. రికార్డులలు సక్రమంగా లేని వాహనాలకు జరిమానా విధించడం జరిగింది.వాహనదారులు నిబంధనలు, ముఖ్యంగా హెల్మెట్లు, సీట్ బెల్టులు మరియు ఇతర భద్రతా నిబంధనలను పాటించేలా చూడడానికి, ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీ పై వాహనదారులకు సీఐ గారు అవగాహనా కల్పించారు.ఈ తనిఖీ లలో ఎస్ఐ భూమేష్, రమేష్, అనూష, పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## 'కొత్తపల్లిలో ఒకప్పుడు' ట్రైలర్ విడుదల

'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' బాంటి విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకుల్ని మెప్పించిన నిర్మాత ప్రవీణ పరుచూరి.. ఇప్పుడు 'కొత్తపల్లిలో ఒకప్పుడు' అనే సినిమాతో, దర్శకురాలిగా, పరిచయం అవుతున్నారు. రవీంద్ర విజయ్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి రానా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా జులై 18న ఇది విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్రబృందం -ట్రైలర్ విడుదల చేసింది. ఇది ఊహించని ట్విస్ట్ లతో.. నాన్ స్టాప్ కామెడితో ఆకట్టుకుంది. ఇందులో రామకృష్ణ అనే యువకుడు ఒక చిన్న పట్టణంలో డ్యాన్స్ స్టూడియో నడుపుతుంటాడు. అతను సావిత్రిని ప్రేమిస్తుంటాడు, ఆమె కూడా అతని భావాలకు స్పందిస్తున్నట్లు– కనిపిస్తుంది. ఓ రోజు సావిత్రి అతన్ని గడ్డివాము వద్ద కలవమని అడుగుతుంది. ఆనందంగా వెళ్లిన రామకృష్ణ జీవితంలో అప్పటి నుంచి భారీ మలుపు తిరుగుతుంది. ఇది కేవలం ప్రేమకథ మాత్రమే కాకుండా, ఒక అనూహ్యమైన మిస్టరీ, దైవిక సంబంధాల నడుమ నడిచే కథ గా మారుతుంది. ఇక మనోజ్ చంద్ర, మోనికా ప్రధాన పాత్రల్లో నటిస్తూ తమ పాత్రలకు స్వచ్ఛమైన అమాయకత్వాన్ని తీసుకొచ్చారు.

# విజయ్ సేతుపతి..మూవీ తెలుగులో సార్ మేడమ్




మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, నేషనల్ అవార్డు విన్నర్ నటి నిత్యా మీనన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తలైవన్ తలైవి'. ఈ సినిమాకు పాండిరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూలై 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ఇప్పటికే తమిళంలో టీజర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను తెలుగులో సార్‌మేడమ్ పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు. ఫుడ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు- తెలుస్తుంది. ఈ టీజర్‌లో విజయ్ సేతుపతి, నిత్యా మీనన్ మధ్య ఉండే కెమిస్ట్రీని చూపించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో యోగిబాబు తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## రామయణంలో బిగ్ బి అమితాబ్ వాయిస్ ?




ప్రతిష్ఠాత్మకంగా రానున్న 'రామాయణ' సినిమాకు సంబంధించిన వీడియో ఇటీవల విడుదలైన విషయం తెలిసిందే. ఇందులో నటీనటుల వివరాలు ప్రకటించిన దగ్గరనుంచి సినీ ప్రముఖులు వారి అభిప్రాయాలను తెలుపుతున్నారు. మరోవైపు, ఈ భారీ ప్రాజెక్టులో బాలీవుడ్ అగ్ర నటుడు అమితాబ్ బచ్చన్ కూడా భాగమైనట్లు- తెలుస్తోంది. దీనిపై కథనాలు వెలువడుతున్నాయి. ఇటీవల రూపొందిన 'కల్కి 2998 ఏడీ'లో అశ్వత్థామ పాత్రలో అద్భుతమైన నటనతో ఆశ్చర్యపరిచారు బిగ్ బీ. ఇప్పుడాయన 'రామాయణ'లోనూ భాగం కానున్నట్లు- సమాచారం. ఇందులో జటాయువు పాత్రకు అమితాబ్ వాయిస్‌ఓవర్ ఇవ్వనున్నట్లు- టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇందులో రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు. దీనిపై బాలీవుడ్ నటు-డు, చిత్ర నిర్మాత రాజ్ బి శెట్టి తన అభిప్రాయాన్ని తెలిపారు. యశ్ ఎంపికపై రాజ్ తన ఇన్‌స్టాలో స్పందించారు. మొదటిసారి ఒక విలన్‌ను కూడా అందరూ మెచ్చుకుంటు-న్నారని అన్నారు. యశ్ ఆ పాత్రలో వందశాతం న్యాయం చేస్తారని తెలిపారు. మనమంతా అతడి కోసం ఎదురుచూడాలని పోస్ట్ పెట్టారు. దీనిపై యశ్ స్పందించారు. 'ధన్యవాదాలు సర్. రామాయణం.. అన్ని భావాలకు అతీతమైన కావ్యం' అని రిప్లై పెట్టారు. ఈ సినిమాలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా దీని గ్లింప్స్ విడుదలైన నేపథ్యంలో రణ్‌బీర్ ఎంపికపై గతంలో ఈ సినిమా క్యాస్టింగ్ డైరెక్టర్ ముఖేశ్ చేసిన వ్యాఖ్యలు మరోసారి వైరల్‌గా మారాయి. 'రాముడి పాత్ర పోషించాల్సినవారికి ఉండాల్సిన ప్రధాన లక్షణం ప్రశాంతత. రణ్‌బీర్ ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటారు. అందుకే నితేశ్ తివారీ అందరికంటే అతడిని ముందుగా ఎంపిక చేశారు. రాముడిగా రణ్‌బీర్ ఎంపిక సరైనదని సినిమా చూశాక ప్రేక్షకులకు కచ్చితంగా అర్థమవుతుంది. నటనలో ఆయనతో ఎవరూ పోటీ- పడలేరు. సినిమా జయాపజయాలతో సంబంధం లేకుండా ఎప్పుడూ ఒకేలా ఉంటాడు' అంటూ రణ్‌బీర్‌పై ముఖేశ్ ప్రశంసలు కురిపించారు. ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా యశ్ కనిపించనున్నారు. రావణుడి సతీమణి మండోదరి పాత్రలో కాజల్ నటించే అవకాశం ఉందని సమాచారం. రెండు భాగాలుగా ఇది రానుంది. మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానుంది. సుమారు రూ.1600 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమా సిద్ధమవుతున్నట్లు ప్రచారం సాగుతోంది.

# చరిత్ర సృష్టించిన భారత మహిళల జట్టు

- సిరీస్ పట్టేసింది
- ఇంగ్లాండ్‌పై టీమ్‌ఇండియా గ్రాండ్ విక్టరీ




భారత మహిళల జట్టు చరిత్ర సృష్టించింది. ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్?లో మరో మ్యాచ్? మిగిలుండగానే 3- 1 తేడాతో నెగ్గింది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా నాలుగో మ్యాచ్?లో ఇంగ్లాండ్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 127 పరుగుల లక్ష్యాన్ని 17 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించింది. స్మృతి మంధాన (32 పరుగులు), షఫాలీ వర్మ (31 పరుగులు), రోడ్రిగ్స్ (24 పరుగులులి), హర్మన్‌ప్రీత్ కౌర్ (26 పరుగులు)



రాణించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 126 పరుగులు చేసింది. భారత బౌలర్ల దెబ్బకు ఇంగ్లాండ్ విలవిల్లాడింది. సోఫియా డంక్లీ (22 పరుగులు) టాప్ స్కోరర్. భారత బౌలర్లలో రాధా యాదవ్ 2, శ్రీ చరణి 2, అమన్‌జోత్ కౌర్, దీప్తి శర్మ ఒక్కో వికెట్ తీశారు. కాగా, ఇరుజట్ల మధ్య ఐదో మ్యాచ్ జూలై 12న జరగనుంది. ఈ మ్యాచ్?కు ఎడ్జ్‌బాస్టన్ వేదిక కానుంది. మొదటి రెండు టీ20ల్లో నెగ్గిన టీమ్‌ఇండియా మూడో మ్యాచ్‌లో త్రుటిలో విజయాన్ని చేజార్చుకుంది. మూడో మ్యాచ్?లో భారత్ 5 పరుగుల స్వల్ప తేడాతో ఓడింది. ఇక నాలుగో టీ20లో టీమ్‌ఇండియా కమ్?బ్యాక్ ఇచ్చింది. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసి ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ పట్టేసింది. అయితే ఇంగ్లాండ్?పై సిరీస్ నెగ్గడం భారత మహిళల జట్టుకు ఇదే తొలిసారి. ఇరుదేశాల మధ్య ఇప్పటి వరకు ఆరు ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఇందులో అన్ని సిరీస్‌లు ఇంగ్లాండే గెలిచింది. 2006లో దర్బీలో ఇంగ్లాండ్‌తో జరిగిన ఏకైక టీ20లో మాత్రం భారత్ గెలుపొందింది.

## చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్ కౌర్..

మాంచెస్టర్‌లో జులై 9న జరిగిన నాల్గవ టీ20%×% మ్యాచ్‌లో భారత మహిళల జట్టు ఇంగ్లాండ్‌పై ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 3-1 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్?కు జీవితంలో మర్చిపోలేని విధంగా మారింది. ఆమె గతంలో మిథాలీ రాజ్ పేరిట ఉన్న ఒక ఆల్-టైమ్ మ్యాచ్‌ల రికార్డును సమం చేసింది. హర్మన్‌ప్రీత్ కౌర్ ఇప్పుడు భారత్ తరపున 333 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. ఇది మిథాలీ రాజ్‌తో సమానంగా భారత మహిళా క్రికెటర్‌కు అత్యధిక మ్యాచ్‌లు. మరో ఒక్క మ్యాచ్ ఆడితే, ఆమె భారత మహిళల క్రికెట్ చరిత్రలో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన క్రీడాకారిణిగా నిలవనుంది. 36 ఏళ్ల హర్మన్‌ప్రీత్ 2009 మార్చి 7న అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసింది. హర్మన్‌ప్రీత్ కౌర్ భారత క్రికెట్‌లో ఆల్‌రౌండర్‌గా కొనసాగుతోంది. బ్యాట్, బంతి రెండింటితోనూ ఆమె అదరగొడుతుంది. ఇప్పటివరకు ఆడిన 6 టెస్టు మ్యాచ్‌లలో 200 పరుగులు చేసింది. ఇందులో ఆమె అత్యధిక స్కోరు 69. బౌలింగ్‌లో 12 వికెట్లు తీసింది.

# బాహుబలి విడుదలై పదేళ్లు పూర్తి

### రాజాసాబ్‌లో ప్రభాస్ వింటేజ్ లుక్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన క్లాసిక్ మూవీ 'బాహుబలి' మొదటి భాగం విడుదలై పది సంవత్సరాలు పూర్తయింది. ఈ సందర్భంగా అభిమానులే కాకుండా, చిత్ర బృందమంతా పాత జ్ఞాపకాల్లోకి వెళ్ళిపోయారు. అదే సమయంలో ప్రభాస్ మరోసారి వార్తల్లోకి ఎక్కాడు. అది కూడా ఈసారి తన స్టైలిష్ లుక్ తో. ప్రస్తుతం ప్రభాస్, డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'ది రాజా సాబ్' షూటింగ్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాతో మొదటి నుంచి సంబంధం ఉన్న మాస్ ప్రొడ్యూసర్ ఎస్.కె.ఎన్ తాజాగా సెట్స్ నుంచి ఓ ఫోటోను షేర్ చేయగా, అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫోటోలో ప్రభాస్ కనిపించిన విధానం అభిమానుల మన్ననలు పొందుతోంది. స్టైలిష్ గా ఓ వింటేజ్ లుక్‌లో - ఓపెన్ షర్ట్, కూల్ గ్లాసెస్, లైట్ బీట్ క్రాఫ్ట్ లుక్ లో కనిపించిన ప్రభాస్ యూత్ ఫుల్ ఎనర్జీకి ప్రతీకగా నిలిచాడు. చాలాకాలం తర్వాత ప్రభాస్‌ను ఇలాంటి మాస్ క్లాస్ లుక్‌లో చూసిన అభిమానులు తెగ సంబరపడిపోతున్నారు. ఇదే సందర్భంగా ఎస్‌కెఎన్ చేసిన వ్యాఖ్యలు కూడా ఫ్యాన్స్‌ను ఉత్సాహపరిచాయి. 'ఇది కేవలం ఓ బర్త్‌డే మూమెంట్ మాత్రమే కాదు, రాబోయే విజయం కోసం మొదటి సూచన కూడా..! ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్ సన్నివేశాలు మెస్మరైజ్ చేస్తాయనడం గ్యారంటీ-' అంటూ తెలిపాడు. బాహుబలి పదేళ్లు పూర్తి చేసుకున్న స్పెషల్ రోజున ఇలా ప్రభాస్ నుంచి వచ్చిన తాజా లుక్ అభిమానులకు డబుల్ ట్రీట్ ఇచ్చిందని చెప్పొచ్చు.



# సారాతో సందడి చేసిన శుభమన్

భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ తన యువీక్యాన్ ఫౌండేషన్ కోసం జులై 8, 2025న లండన్‌లో ఒక ఛారిటీ డిన్నర్‌ను ఏర్పాటు చేశాడు. ఈ విందులో క్రికెట్ ప్రపంచంలోని అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు. క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించడానికి, చికిత్స కోసం నిధులు సేకరించడానికి ఈ డిన్నర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విందుకు భారత టెస్ట్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన టీమ్ మొత్తంతో కలిసి వచ్చాడు. ఈ నేపథ్యంలో శుభమన్ గిల్ ఒక ఫోటో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటోలో సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ గిల్‌తో కలిసి కనిపించడం మళ్ళీ చర్చకు దారితీసింది. క్యాన్సర్ మహమ్మారిని జయించిన తర్వాత యువరాజ్ సింగ్ 2011లో యువీక్యాన్ ఫౌండేషన్‌ను స్థాపించాడు. ఈ ఫౌండేషన్ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడానికి, ముందుగానే గుర్తించడాన్ని ప్రోత్సహించడానికి, రోగులకు ఆర్థిక సహాయం అందించేందుకు పనిచేస్తుంది. దానిలో భాగంగానే లండన్‌లో జరిగిన ఈ ఛారిటీ డిన్నర్ లక్ష్యం ఫౌండేషన్ కోసం నిధులను సేకరించడం. ఇప్పుడు ఈ కార్యక్రమంలో శుభ్‌మన్ గిల్, సారా టెండూల్కర్ కనిపించిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. వైరల్ అవుతున్న ఫోటోలో శుభ్‌మన్ నవ్వుతూ కనిపించాడు. సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ అతని ముందు కూర్చుని ఉంది. అయితే, ఈ ఫోటో గిల్ తన జట్టుతో విందుకు వచ్చి నప్పుడు, సారా అప్పటికే అక్కడ ఉన్నప్పుడు తీసినది అని చెబుతున్నారు. సారా టెండూల్కర్ ఈ ప్రోగ్రాం ఫోటోను తన సోషల్ మీడియా అకౌంట్లో షేర్ చేసింది. అందులో ఆమె తన ఫ్రెండ్స్?తో కనిపించింది. శుభ్‌మన్ గిల్ పేరు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్‌తో చాలాసార్లు వినిపించింది. ఒకానొక సమయంలో వీరిద్దరి మధ్య ప్రేమ సంబంధం ఉన్నట్లు వదంతులు ప్రచారంలోకి వచ్చాయి. దీనికి బలం చేకూర్చేలా ఇద్దరూ గతంలో సోషల్ మీడియాలో ఒకరినొకరు ఫాలో అయ్యేవారు. అలాగే, పరస్పరం పోస్ట్‌లకు లైక్ చేయడం, కామెంట్ చేయడం కూడా జరిగేది. కానీ ఆ తర్వాత ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం ద్వారా వదంతులకు తెర దించారు. అయితే, శుభ్‌మన్, సారా ఈ వదంతుల గురించి ఇప్పటివరకు బహిరంగంగా నోరు విప్పలేదు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609